# తానా పత్రిక

## Telugu Association of North America

❖ Volume - 26 ❖ Issue - 4 ❖ May 2018



# "Creating Equity For The Future"

## Since 1982

We invest in Real Estate.
We take pride in multiplying your assets.
We stand strong on our commitment.
Let us work for you!

*My Heartiest Congratulations and Best Wishes to*

# TANA

*in its efforts to serve the social, cultural and educational needs of the Telugu community in North America and across the world!*



*Chowdary 'Charlie' Yalamanchili*
*President*

CNC INVESTMENTS LTD LLP

**4420 FM 1960 West, Suite 224**
**Houston, TX 77068**
**(281) 444-1585 Phone**
**(281) 444-1538 Fax**
**www.cncinvestments.com**
**charliey@cncinvestments.com**

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI  48374

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

Volume-26 Issue-4
May-2018

***Our Mission***

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

*Editor*
**Sai Brahmanandam Gorti**
Email: gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy (India)**
Email: kathanaveen@gmail.com

*President*
**Satish Vemana**
(703) 731-8367; president@tana.org

*Executive Vice President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; evp@tana.org

*Secretary*
**Anjaiah Chowdary Lavu**
(770)235-2709; secretary@tana.org

*Treasurer*
**Ravi Potluri**
(267) 252-2496; treasurer@tana.org

*Joint Secretary*
**Sreekanth Doddapaneni**
(510) 593-1054

*Joint Treasurer*
**Ashok Babu Kolla**
(270) 293-0003

*Coordinator, Community Services*
**Sateesh Vemuri**
(925) 989-4536

*Coordinator, Women Services*
**Laxmi Devineni**
(732)822-2493

*Councilor-at-large*
**Vinoz Chanamolu**
(630) 608-0003

*Coordinator, Cultural Services*
**Dr. Rajesh Adusumilli**
(732) 406-6980


*Chairperson, Board of Directors*
**Chalapathi Kondrakunta**
(469) 323-8789

*Chairperson, Foundation*
**Niranjan Srungavarapu**
(248) 342-6872

*Immediate Past President*
**Dr. V. Chowdary Jampala**
(937) 475-7809

*Regional Coordinators*
**Lakshminarayana Surapaneni**
Canada - (519) 496-6500
**Mallikarjuna Vemana**
Appalachian - (646) 824-3349
**Raghudeep Meka**
Capital - (804) 490-3171
**Nagaraju Nalajula**
Mid-Atlantic - (973) 610-4385
**Harish Kolasani**
Midwest - (847)-890-3828
**Viswanath Nayunipati**
New England - (518) 951-9989
**Vidya Garapati**
New York - (732) 997-9193
**Sunil Pantra**
North - (248) 469-2349
**Rajendra Lodhisetty**
North Central - (612) 325-8488
**Chandrika Nimmagadda**
Northwest - (503) 810-2510
**Srinivas Sanga**
Ohio Valley - (614) 893-3810
**Vijay Kommineni**
Rocky Mountains - (480) 747-0348
**Seshu Babu Enturu**
South Central - (314) 583-5380
**Bharath Maddineni**
Southeast - (678) 772-1681
**Sugan Chagarlamudi**
Southwest - (972) 393-3680
**Madhu Ravela**
West - (832) 771-6464

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.




ముఖచిత్రం ఫోటో
శ్యామ్ బొల్లినేని




TANA Meet & Greet with President Satish Vemana 10





లాస్ ఏంజెల్స్ టేబుల్ టెన్నిస్ 22





3rd Annual TANA Mana Voori Kosam 5K Walk/Run 8





TANA Curie Competitions 12





మోటార్‌బైక్ పై యూరోలాగ్ 24



కొసరి పాటల కొసరాజు 42




## ఇంకా...


Editorial ... 05

President Message ... 07

TANA Foundation Chairman Letter ... 09

కథ: రాక్షస గీతం - అనిల్ ఎస్. రాయల్ ... 29

భక్తి రంజని - బాలాంత్రపు రజనీకాంతరావుకు నివాళి ... 37

పుస్తక సమీక్ష: నీల - కొమ్మన రాధాకృష్ణారావు ... 38

నాకు నచ్చిన కవిత: చూపు - నారాయణ గరిమెళ్ల ... 40

మనవాళ్లు శ్యామ్ బొల్లినేని ... 46



# సంపాదకీయం

ఈ సృష్టిలో అద్భుతాలు రెండే రెండు. ఒకటి భూగోళం. రెండు అమ్మ.

మే నెలలో ఈ రెంటికీ చాలా ప్రాముఖ్యత వుంది. ఏప్రిల్ నెలంతా వేడి పుట్టించే టాక్స్ సీజన్. ఆ హడావిడిలో చూస్తూండగా మే వచ్చేస్తుంది. వసంతాలు మోసుకొస్తుంది. మే నెల వచ్చిందంటే అమెరికాలో వసంతం వచ్చినట్లే.

పక్షుల కిలకిలారావాలు వసంతానికి స్వాగతం పలుకుతాయి. మే 14 వలసపోయే పక్షులకి ప్రత్యేకమైన రోజు (World Migratory Bird Day). ఇదీ మేనెల ప్రాశస్త్యం. ప్రకృతిని కాపాడుకుంటేనే మనిషికి మనుగడ. ఈ సందర్భంగా పక్షి ముఖచిత్రంతో ఈ సంచిక స్వాగతం పలుకుతోంది.

మే నెలకున్న మరో ప్రాముఖ్యత మదర్స్ డే! తానా పత్రిక పాఠకులందరికీ మదర్స్ డే శుభాకాంక్షలు. ఒక చిన్న పూవో, చిన్న గ్రీటింగ్ కార్డో, లేదా ఆప్యాయంగా అక్కున చేర్చుకోవడమో చేయండి. ప్రతి తల్లీ మురిసిపోతుంది. జన్మనిచ్చిన తల్లికి మనిషి ఎప్పటికీ ఋణపడి ఉండాలి.

సాంకేతిక ప్రగతి మన జీవన రూపురేఖల్ని మార్చేస్తోంది. ఇప్పుడైతే మనకి ఫోన్ కెమేరాలూ, వీడియోలూ, ఇంటర్‌నెట్లూ వచ్చాయి. పాత తరానికి పుస్తకం అంటే ప్రాణం. రేడియో అంటే అపురూపం. పాటైనా, పద్యమైనా, ఆఖరికి ఏ వార్త చెవిన పడాలన్నా రేడియో ఒక్కటే ఆధారం.

ఆ ఆకాశవాణి రేడియోకి, ముఖ్యంగా తెలుగు నాట, ఊపిరిపోసిన ప్రముఖుల్లో ఒకరైన బాలాంత్రపు రజనీకాంతరావు ఏప్రిల్ నెలలో శత వసంతాలు ముగించుకొని వెళ్లిపోయారు. తెలుగుభాషకీ, ముఖ్యంగా జానపదం, లలిత సంగీతం ప్రజల్లోకి తీసుకెళ్ళిన సంగీతకారుడు ఆయన. ఆయన తెలుగు వారవ్వడం మనందరికీ గర్వకారణం.

క్రితం నెల అమెరికాలో పలుచోట్ల తానా క్యూరీ కాంపిటీషన్స్ ఘనంగా నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాల్లో ఎప్పటిలాగే తానా చేయూతనిస్తూనే ఉంది.

ఎప్పటిలాగే, ఈ సంచికలు తెలుగులో పలు రచనలు ఉన్నాయి.
మీరు చదవండి. చదివించండి. తెలుగుభాషని నిలబెట్టండి.

మీ
సాయి బ్రహ్మానందం

# acer data labs inc.

*Bright Minds ...... Ace Performances!!!*

## Why Acer Data Labs Inc

- Extensive industry expertise
- Innovation in Operations Synergistic work culture
- Committed to employee development
- Effective and timely communications
- Client Focused – we listen and respond to their needs
- Ethics – a basic tenet – as we say, we do!
- Collaboration with Vendors & Partners - strength of alliances
- 24 Hr Issue Resolution – to Employees,to Clients
- Mutual Success - when our clients/employees grow, we grow, helping us all to reach new heights
- Business controls is everyone's responsibility
- Proven Track record of 100% placements

Knowledge+Competency+Spirit

... Our math for your edge

## About Acer Data Labs Inc

Headquartered in Novi, MI, Acer Data Labs Inc Inc is a certified global IT Services and Solutions Company operating out of 2 locations worldwide in US and Asia. Acer Data Labs Inc has 2 offshore development centers in the India (Bangalore, Hyderabad) an off site Development and Training facility in Detroit, MI.

## Capabilities

A company genuinely on the fast track, Acer Data Labs Inc provides advanced information technology solutions and consulting services to a host of corporate clients in the Banking, Finance, Insurance, Telecom, Health-care, Manufacturing & Utilities, Retail & Distribution and Government sector. Acer Data Labs Inc provides its customers several delivery options such as onsite, offsite, near shore and offshore, to pick and choose from, depending on their internal goals and objectives.

So whether it means configuring or customizing or implementing & supporting applications, Acer Data Labs Inc has just the crucial configuration – the bandwidth, the people, the attitude - to give you that demonstrable edge.

We have many ongoing and new projects across the US and are looking for experienced/ non-experienced (Training is offered) IT professionals for the same.

## We need professionals specializing in:

.Net, SharePoint, Java, AWS, Tibco, Salesforce, Adobe AEM, DevOps, Teradata, DataStage, WebSphere, WebLogic. We are also organizing training for H1B transfers and OPT/CPT candidates at our training locations in US – Detroit, MI. In case you feel the need to undergo training prior to starting work, please go through the information below

We encourage candidates with Masters Degree in any branch of Engineering/ Technology to apply. Registration starts now at our corporate office.

The training duration may vary from 2 weeks– 6 weeks depending on the technology opted for. The training includes paid accommodation and living expenses, and well designed curriculum, certifications, Interaction with certified trainers, Mock interviews, lab support, Real time simulated projects and 24x7 Backend support.

## Training frame work:

- Certified trainers
- Certifications
- 24X7 Backend support
- Real time projects
- Mock interview sessions
- Lab support
- Paid expenses

**To learn more, visit us at www.acerdatalabs.com or contact Ph: 571-606-9919,**
Email:hr@acerdatalabs.com
43155, Main St, Suite 2212C–2, Novi, MI 48375
Copyright © 2010 Acer Data Labs Inc Inc.

Acer Data Labs Inc.



# President's Message

**SATEESH VEMANA**
***President***

ముందుగా తానా సభ్యులకీ, పాఠకులకీ, అందరికీ మదర్స్ డే శుభాకాంక్షలు!

జన్మనిచ్చిన తల్లికి మనమందరమూ ఋణపడి ఉంటాము. తల్లి ప్రేమకి సాటిలేని లేదు.

తానా లాస్ ఏంజిల్స్ వారు క్రితం నెలలో టెబిల్ టెన్నిస్ పోటీలు నిర్వహించారు. ఆ సందర్భంగా నన్ను ముఖ్య అతిధిగా ఆహ్వానించారు. ఆ వేడుకల్లో పాల్గొనడమూ, తానా సభ్యులని కలవడమూ ఒక మంచి సందర్భం. వీరే కాదు, అమెరికాలో ఏ ప్రధాన నగరం తీసుకున్నా తానా సభ్యులు ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తూనే ఉన్నారు.

క్యూరీ లెర్నింగ్ సెంటర్ వారితో కలిసి తానా సంస్థ స్పెల్లింగ్ బీ, సైన్స్ బౌల్, మేత్ బౌల్ వంటి కార్య క్రమాలు దాదాపు 20 నగరాల్లో దిగ్విజయంగా నిర్వహించింది. దాదాపు 5000 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనడం ఒక రికార్డు.

ఎవరికేం సహాయం కావాలన్నా తెలుగువారికి అండగా తానా ఎప్పుడూ ఉంటుంది. తానా వాలంటీర్లు అంకిత భావంతో పనిచేయడం అందరికీ స్ఫూర్తిదాయకం.

వచ్చే నెలలో తానా ఫౌండేషన్ వారు అనేక నగరాల్లో 5క్ రన్ / వాక్ నిర్వహిస్తున్నారు.

నెల నెలా ఇలా తానా కార్యక్రమ విశేషాలు మీతో పంచుకోవడం చాలా సంతోషంగా ఉంది.

మీరందరూ మీ కుటుంబ సభ్యులతో మదర్స్ డే మరపురాని రోజుగా జరుపుకోవాలని ఆశిస్తూ!

మీ
సతీష్ వేమన

# TANA Foundation Programs




## 3rd Annual TANA ManaVooriKosam 5K Walk/Run

"The real stepping stone towards any race is not the race itself, but all that you have done to get yourself ready for the starting line."

After the momentous success of our 2016 and 2017 Annual 5K events, TANA Foundation team is now gearing up for its 3rd Annual ManaVooriKosam TANA 5K Walk/Run on May 13th from Sacramento, CA. In the past years, TANA successfully organized the event across 50+ cities in United States and helped raising over $150,000 in support of various welfare programs back home and also part of these funds were used to help Hurricane Harvey victims in Houston, TX. TANA foundation does more than a million-dollar worth of service every year and this year 5K walk/run is targeted towards 'Supporting Orphan Kids Education' - the solution to break the poverty cycle of needy families to bring all the children under one program and provide basic needs as well as required counselling.

Collaborating with 'Project Vaaradhi' for our 2018 5K Walk/ Run we are determined towards diverting the funds to help provide orphaned/ abandoned children the opportunity to help themselves and be treated with equality they deserve. We believe with basic education and counselling they will be empowered to support themselves and hence our team is putting our best step forward in making this event successful. Hope to see you all participate in this event.

For details about the 2018 TANA 5K Walk /Run and Bone Marrow Collection, sponsorships and donations, please contact any one of the 5K team members listed below or check our website:

https://tanafoundation.org/5krun

***TANA 5K Leaders of the Pack***

Niranjan Srungavarapu (Chair); Ravi Samineni (North); Murali Talluri (South West); Vinay Parachuri (West); Vamsi Vasireddy (North East); Sridhar Talluri (Mid Central); Vinay Maddineni (South East); Ravi Gaddam (Central); Janardhan Nimmalapudi (Capital)



# *Request for TANA Foundation Sponsorship for year around 5K Runs in USA/India*

Telugu Association of North America, TANA is an alternate word for Traditions, Festivities, Safety, Togetherness, Charity etc for over 1.1 Million Telugu speaking people in the United States. To its distinction, TANA is the biggest association of paid Telugu speaking members outside India.

On an average the Telugu people have doubled in the last decade. These group to its distinction is considered to be the second highest per capita income with an average household income of around $110K and consists of highly educated people across the country such as Doctors, Ph. D's, Scientists, Faculty's and IT Wizards etc.

One of TANA's strongest suits is the charitable causes it is involved via TANA Foundation. TANA Foundation on an average spends $1 Million/year on activities that help the society move forward in a healthy direction by hosting Health Camps, providing Scholarships, adopting Villages, Schools and Water Projects etc. The Foundation has so for spent over $35 Million for these causes.

This year the foundation is again conducting 5K Run to support Orphan Kids education with the help of NRI's from those villages. This popular run is being conducted in over 60 Cities across United States and thousands are expected to participate. In addition to this for the first time, TANA Foundation will be conducting Bone Marrow Collection Drive in all these cities. This is expected to bring record collections of samples across the United States from NRI residents of both Telangana & Andhra Pradesh.

As our $25000 sponsor for the above two events the exposure provided to your media house will be unlimited. An individual run representative will be assigned from every city who will coordinate placing your publicity items in the bags, posting your banners and send pictures of the coverage back to you.

In addition to this, the Foundation will provide you with the following that will reach out to at least fifty thousand Indians:

- Logo on its event banner, website (TANA Foundation & 5K Run) and Facebook profile banner.
- Publicity in email newsletter, event t-shirts & WhatsApp campaigns.
- Year round publicity in all TANA Foundation events in USA and India.
- Opportunity to address runners at every race before/after along Unlimited Complimentary Participation for any of your media house representatives.
- Set up tables for publicity purpose along with distribute of materials at all Foundations events for a year.

We hope to have your support towards a better/healthy Society for mutual benefit.

*Sincerely,*

**Niranjan Srungavarapu**

Chairman, TANA Foundation



# TANA Meet & Greet with President Satish Vemana



**TANA** Los Angeles team hosted a Meet and greet with the TANA President Sateesh Vemana Garu on April 21st evening. For the first time the sitting TANA President visited the Los Angeles area.

TANA Los Angeles was very jubilant after the successful completion of the Table Tennis Tournament and very happy for Satish Vemana Garu, for starting the tournament as a Chief guest. TANA Los Angeles team invited all the Telugu organization representatives and the local community leaders. For Meet and greet all the organizations that are present in the Los Angeles area were present.

TANA Los Angeles team Suresh Kandepu City co-ordinator, Chandrashekhar Palliboyina, Srikanth Moparthy, Ravindra Jangala, Vinod Burugupalli, Srinias Popuri facilitated Sateesh Vemana. Several Telugu organization representatives Hari Madala-LATA, Jaipal Reddy Samula- TASC, Murari Venkata Ramana Reddy- NATA and Manohar Maddineni- NATS (Loca Chapter). NATA talked about the young and dynamic Satish Vemana Garu and appreciated the TANA LA team for their programs and lauded their effort in handling the crisis situations for the people in and around LA.

On the occasion of his facilitation and Meet & Greet with Sateesh Vemana Garu mentioned the good work that has been going on in TANA, Foundation and Team











Square. He invited all the people to join the convention in Washington DC. Satish Vemana Garu praised the work done by the TANA LA team and equated TANA LA to the Phoenix raising from the ashes and appreciated the TANA LA team for all their hard work and dedication. He also mentioned that in the future TANA is going to do more and more programs in the LA either by collaborating or directly working on some of the initiatives that are helpful for the community.

The evening is attended by the local community leaders like jayadev appannagari, Nandan Potluri, Vijay Bhaskar Nekkanti, Tilak Kadiyala, Surya Gangireddy, Sreekanth Komatireddy, Suresh Babu Ayinampudi, Srihari Atluri and Sridhar Satuloori. Every one came to the meeting appreciated the TANA's effort's to bring all the organizations under one roof.

In the conclusion TANA LA team thanked all the people who attended the event.

# TANA-Curie Competitions



A Huge sucess is what is spoken about CURIE TANA COMPETITIONS 2018 second year in a row. These are one of many prestigious projects that TANA has launched and first ever for our younger generations.

Here is our success story snap shot.

TANA and Curie Learning have collaborated to bring the STEAM competition's as a platform to connect the young generation to our rich culture and heritage. For the past 41 years TANA organization is focused on preserving our rich culture and heritage in North America.

As a first step to make a connection with our young generation to our TANA activities CURIE-TANA COMPETITIONS were introduced. These competitions were designed as one source platform to nurture the budding talents in our young generation.

Education is the primary building block in shaping up our children as our future Leaders, Scientists, Lawyers, Doctors, Engineers and many more. This in mind Curie Learning designed programs and successfully ran for last 5 years in Virginia.

To reach out to larger audience Sri. Satish Vamana garu, President of TANA, Dr. Rao Mulpuri garu, Founder of Curie Learning and Smt. Gowri Vemuri representing both organizations initiative has conducted these competition's in 19 centers across various states of USA. A Total of 1000+ students participated in these competitions during 2017

CURIE -TANA MATH BOWL is the math competition which tests critical and analytical thinking skills of the children.

CURIE-TANA SPELL MASTER CHALLENGE tests the spelling knowledge in children, which is very essential as they grew into young adults.

Based on the grade levels, children are grouped into Group1: Grades:2-3; Group2: Grades: 4-5; Group3: Grades: 6-7, for the above-mentioned competitions.

From each competition, top 2 kids from each group were invited to compete in National competition, at TANA conference, St. Louis in May 2017. In National competitions, Top 3 winners from each group are recognized with trophies, medals and certificates. Many accolades from parents and kids were received after the successful organization of these competitions.

TANA conferences are organized once in every two years, but CURIE-TANA COMPETITIONS are conducted every year. National competitions are organized at TANA convention and other years its organized at Curie Learning in Herndon, Virginia

This year we have added another challenging competition, CURIE-TANA SCI-

ENCE BOWL. It is designed to test the general science and its application on various topics. The questions are framed in such a way that it ignites the intellectual curiosity and thoughts in children.

CURIE-TANA Competitions 2018 have kicked off the season In Virginia on March 10th,2018.

Our goal as always is to nourish and encourage the creative and budding talents in young kids to provide a one source platform where kids get the opportunity to participate in various academic competitions.

These competitions not only strengthen the skills from a very young age to light the fire of passion and interest in academic competitive challenges.

For every child participation is the first step which is the most important thing and every child is a winner.

These competitions not only boost self-confidence, Analytical and problem-solving skills in kids, but also help them in improving their exam taking skills which are very essential building blocks for preparing students to their careers.

TANA Regional coordinators, City coordinators and Volunteers are coordinating to run these competitions with our National Competitions chair Gowri Vemuri.

All three competitions are scheduled and completed in many across 15 centers so far in various states in USA.

National Competitions this year are conducted in Virginia on May 26th and 27th ,2018

CURIE-TANA Competitions are one of the prestigious projects that TANA has launched.

We look forward to making it a grand success and for any questions on this program you may reach out to Gowri Vemuri @ curietana@gmail.com

***2018 Competitions Schedule with contact Information***

Virginia competitions were held on March 10, 2018. Gowri Vemuri, Co-Chairs: Sridevi Rangavajjula, Bapanna Chowdhari

Atlan City competitions were held on-March 11, 2018. Gaytri Ayala, Chair; Vijitha Gutta, Co-Chair

St.Louis competitions were held on March 31, 2018. Venkateswara Rao Vallurupalli, Chair; Srikanth Vasireddy, Co-Chair.




*Varginia*





*Raleigh, NC*






Exton, PA



Charlotte, NC

New Jersey competitions were held on April 29, 2018. Ratna Mulpuri-City Chair.

Charlotte, NC competitions were held on April 22, 2018. Tagore Mallineni, Chair; Srinivas Bellam, Co-Chair.

Philadelphia competitions were held on April 22, 2018. Ratna Mulpuri, Chair.

Maryland competitions were held on April 28, 2018. Vasavi Kaza, Chair; Sridevi Edpuganti, Co-Chair

Chair-Ohio competitions were held on April 28, 2018. Bhaskar Rudraraju, Chair; Chandra Rayala, Co-Chair

Kansas competitions were held on April 28, 2018. Bindu Chedalla, Chair; Mahender Goli, Co-Chair.

Raleigh, NC competitions were held on April 28, 2018. Poornachandra Rao-City-Chair; Co-Chairs: Harika Gottumukkala, Priya Kolochanamala

MN is scheduled On May 12, 2018. Hima Bandu Moram, Chair; Sailaja Savanam, Co-Chair.

Sunnyvale, CA competitions were held on April 28, 2018. Swarupa Kommoju, Chair.

Detroit competitions were held on April 29, 2018. Sunil Pantra, Chair.

Dallas Scheduled on May 05, 2018. Suresh Pathipati, Chair; Harika Madhu, Co-Chair

Curie Learning, Glen Allen Scheduled on May 19, 2018.

### *Virginia Participation statistics*

Our Head quarters was a Huge Success this year with 600+ participants who participated on march 10th,2018.

A Big thank you to TANA leader ship Satish Vemana garu, Jay Talluri garu,Dr.Rao Mulupri garu

Anjaiah Chowdary garu, Ravi Potluri garu and everyone in leadership team for their support. A very well coordinated and executed event by the team of Gowri Vemuri, Sridevi Rangavajjula, Bapanna Chowdary, Prasad Tirumala, Lavanya Yenduru, Gayatri Juluru, Usha Kota,Madhuri Yerramilli, Madhri Padakanti,Venkat Gullanki, Aruna Gullanki and Swetha Doma.

There was an over whelming response from kids and parents.







# TANA-Curie Competitions

## *Raleigh, North Carolina*

TANA Raleigh, NC Team has successfully conducted Curie-TANA 2017-2018 Competitions in Raleigh. We have 75+ kids participated in all 3 competitions (Math, Science, and Spelling Bee). With the big support of our TANA Appalachian Regional Coordinator Malli Vemana, Raleigh City Coordinator Purnachandra Kondragunta, National Committees - Team Square Co-Chair Suresh Kakarla and Visitors Insurance Chair Kedar Badisetti, Appalachain TANA Cares Coordinator Pattabhi Katamaneni, Appalachain TANA Cares Co-Coordinator Venkat Krishna Kurra, Raliegh Team Square Senior Volunteer Praveen Tatineni and

TANA volunteers - Rajesh Yarlagadda, Sailaja Mudunuri, Deepika Kolluru, Prasanthi Madineni, Sailaja Kondragunta, Vasanth Chaganti, Raju Nadimpalli put lot of efforts to make this event successful. Awards were present to the kids by TANA team and volunteers. Top 3 winners from each group are awarded with Certificates.

Special Thanks to all great Volunteers and Fascinated Parents support, Event went very smooth and turned out very nice.

## *Edison, New Jersy*



It was one more amazing event by TANA NY/NJ team. More than 150 children participated in Spell Bee, Math Bowl and Science Bowl competitions. Thank you for all the TANA New Jersey team who worked tirelessly especially Raja Kasukurthi, Srinivas Oruganti, Sudheer Narepalepu, Vamsi Vasireddy, Sree Chowdary, Radhika Ankem and Ratna Mulpuri. My sincere thanks to Curie Edison team and young high school volunteers. Our gratitude towards Mr. Upendra Chivukula (Commissioner on the New Jersey Board of Public Utilities), Ms. Laxmi Devineni TANA Women Coordinator and Mr. Sudhakar Uppala President TFAS, Damu Gedela Community leader and TFAS EC, Madhu Rachakonda TFAS EC for attending the event and make it festive. Our sincere thanks to all the Parents and Children for taking time on Sunday and make this event grand success, without your participation this would have not been possible. Again, thank you to TANA leadership and Curie Learning for conducting these competitions nationwide.





## *Kansas*

A big 2nd year success Curie TANA event in Kansas City Metro with the support of local proctors, Volunteers. Overall 60 students participated and scope to enrol more students too.

Kids participated in all 3 competitions (Math, Science, Spelling Bee). With the big support of our TANA team Bindu Chedella, Mahendra Goli and all other volunteers put lot of efforts to make this event successful.A big thanks to Mahendar Goli our Curie city Co- chair who is their behind all executions, last but not the least we invited major family for awards ceremony, again this year Vanya spelling Bee champ conducted our Spelling Master Challenge. Top 3 winners from each group are awarded with Certificates.









## *Sunnyvale, CA*




TANA California Team has success-fully conducted Curie-TANA 2017-2018 Competitions in Sunnivale, CA. Kids participated in all 3 competitions (Math, Science, Spelling Bee) with the big support of our TANA team Satish Vemuri, Vinay Paruchuri, Swaroopa, Rajanikanth and the TEAM.




## *Detroit*

Michigan TANA Team has successfully conducted Curie-TANA Competitions in Michigan. We have 60+ number of kids participated in all 3 competitions (Math, Science, Spelling Bee). With the big support of our TANA North Regional Coordinator Sunil Pantra, Local TANA Michigan Team Jogeswara Rao Peddi-boyina, Kiran Duggirala, Ravi Doppalapudi and Venu Chilakuri put lot of efforts to make this event successful. Awards and Trophies were present to the kids by Padmabhushan Acharya Lakshmi Prasad Yarlagadda and TANA Foundation Chair Niranjan Srungavarapu. Top 3 winners from each group are awarded with Trophies.






## *Michigan*

Michigan TANA Team has successfully conducted Curie-TANA Competitions in Michigan. We have 60+ number of kids participated in all 3 competitions(Math, Science, Spelling Bee). With the big support of our TANA North Regional Coordinator Sunil Pantra, Local TANA Michigan Team Jogeswara rao Peddiboyina, kiran duggirala, Ravi Doppalapudi and Venu Chilakuri put lot of efforts to make this event successful. Awards and Trophies were present to the kids by Padma bhushan Acharya Lakshmi Prasad Yarlagadda and TANA Foundation Chair Niranjan Srungavarapu. Top 3 winners from each group are awarded with Trophies.

Thank you to everyone that made this year competitions grand success.









## *Exton, PA*



Competitions received tremendous response. More than 60 kids participated in the 3 competitions. Well-coordinated and executed by Harish Koya, Nagarjuna Nalajula, Saroja Pavuluri, Sai Jarugula, Gopi Krishna Vagvala, Chalam Pavuluri, Sunil Koganti, John Mark Alfred, Bhavani Neil Alfred, Aparna Vagvala, Sasya Muchivolu, Ratna Mulpuri.







## *Atlanta*

A big success in Cumming, Atlanta Georgia. Total 68 students participated at this center. All winners are awarded with certificates. Tana Leadership Anjaiah Chowdary





Lavu, Rajesh Jampala, Murali Boddu, Bharat Maddineni, Anil Yalamanchili, Vijita Gutta, Gayatri Ayala have coordinated and contributed to the huge success at this center.

## *St. Louis*

Huge success in St.Louis, well coordinated and excuted by TANA team Seshu Enturu, Venkat Vallurupalli,Srikanth Vasireddy, Shembu and all other voluteers. A total of 94 students participated. Each participant received a partici-patuon certificate and all winners are awarded with certifactes.








## *Maryland*

A big 2nd year success Curie TANA event in Maryland with the support of local proctors, Volunteers. Students showed lot of enthusiasm in participation. A big thanks to Vasavi Kaza our Curie city chair, and Sridevi who is behind all executions.





# లాస్ ఏంజెల్స్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ విజయవంతం

దక్షిణ కాలిఫోర్నియాలో మొట్టమొదటిసారిగా టేబుల్ టెన్నిస్ క్రీడాపోటీలను తానా లాస్ ఏంజెల్స్ అధ్వర్యం లో ఏప్రిల్ 21న విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ క్రీడా పోటీలలో సుమారుగా 100 మంది క్రీడాకారులు, పురుషులు, మహిళలు, పిల్లల విభాగాలలో పోటీపడటం జరిగింది.

తానా అధ్యక్షుడు సతీష్ వేమన ముఖ్య అతిధిగా టేబుల్ టెన్నిస్ పోటీలను ప్రారంభించారు. లాస్ ఏంజెల్స్‌లోని వివిధ తెలుగు సంఘాలవారు ఈ పోటీ లలో పాల్గొనడం ముఖ్య విశేషం. ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటల వరకు రసవంతంగా సాగిన పోటీలలో పిల్లల విభాగంలో ఆశ్రయ్ ఆత్మకూరు



















విజేతగా, వినీత్ సాతులూరి రన్నర్ అప్‌గా వచ్చారు. పురుషుల సింగిల్స్ సుధాం, హర్ష ఆత్మకూరు పై ఫైనల్స్‌లో విజయం సాధించారు. హోరాహోరీగా జరిగిన మహిళా సింగిల్స్ విభాగంలో అంపైర్లు రత్న బొంతు మరియు పుష్ప పగిడ్యాలలను ప్రథమ స్థానంలో నిర్ణయించడం జరిగింది. రేఖ ద్వితీయ స్థానంలో నిలిచారు.

పురుషుల టీం విభాగంలో రాజారెడ్డి మరియు హితేన్‌లు ప్రథమస్థానంలో, కృష్ణ సామంతుల, ప్రవీణ్ కీర్తి ద్వితీయస్థానంలో నిలిచారు. ఈ సంవత్సరం అక్టోబర్‌లో నిర్వహించే బ్యాక్ టు స్కూల్, బ్యాక్‌ప్యాక్ ప్రోగ్రాం కొరకు నిధులను సమకూర్చుకునేందుకు తానా లాస్ ఏంజెల్స్‌వారు ఈ ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది.

ఈ ఆటల పోటీలో పాల్గొనడం ద్వారా ప్రతి ఒక్కరు రాబోయే విద్యా సంవత్సరములో కొంత మంది నిరుపేద విద్యార్థులకు కావాల్సిన బ్యాక్‌ప్యాక్స్, పుస్తకాలు, పెన్స్ మరియు పెన్సిల్స్ ఉచితముగా ఇవ్వడంలో భాగస్వాములు అయ్యారు.

తానా లాస్ ఏంజెలెస్ సిటీ కో-ఆర్డినేటర్ సురేష్ కందేపు, తానా లాస్ ఏంజెల్స్ ముఖ్య కార్యకర్తలు చంద్రశేఖర్ పల్లెబోయిన, శ్రీకాంత్ మోపర్తి, వినోద్ బూరుగుపల్లి, శ్రీనివాస్ పోపూరి, రవీంద్ర జంగాలలు ఈ పోటీలు విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు.

హర్ష ఆత్మకూరు, శ్రీహరి కొమ్మలపాటి, అమర్ కేతిరెడ్డిలు ఆటల పోటీలను నిర్వహించడంలో ఇతోధిక సహాయాన్ని అందించారు. దోసా ప్లేస్, టస్టిన్ వారు మధ్యాహ్న భోజనము, సాయంత్రం టీ, ఫలహారాలను ఇవ్వడం జరిగింది.

పోటీల ముగింపులో సురేష్ కందేపు ఈ ఆటల పోటీల విజయానికి కారకులైన స్నేహితులు, కార్యకర్తలకు మరియు దోస ప్లేస్ వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియచేశారు. ఈ ఆటల పోటీలలో అంపైర్‌లుగా వ్యవహరించిన సతీష్ నండూరి, సెంథిల్ కుమార్, మురళి పోట్ల, రామ్ యార్లగడ్డ, శశాంక్ రెడ్డి, మీర్, సృజన్ యాపర్తిలకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియచేశారు. ❋

# మోటర్ బైక్ పై యూరోలాగ్



శ్రీ బసాబత్తిన

**జూన్ 5, 2017, సోమవారం రాత్రి**
**ఎస్కిసెహిర్, టర్కీ**

ఎస్కిసెహిర్‌లో సరదాగా గడిపి రాత్రి తిరిగి హోటలుకు చేరుకున్నాము. మేము ఉన్న హోటలు రద్దీగా ఉన్న బజారులో ఉంది. హోటలుకు వెనక భాగంలో బైకులు, కార్లు పార్కు చేసుకునే సదుపాయం ఉంది. మూడు బైకులని పక్కపక్కనే నిలుపుకుని, రెంటల్ కంపెనీ ఇచ్చిన చైను అన్నిటికీ కలిపి తాళం వేసుకున్నాము. బైకు మీద ఉన్న సామానంతా తీసుకుని ఎవరి రూములోకి వారు చేరుకున్నాము. ఇక్కడ కూడా రామ్, ఫరూఖ్ ఒక రూములో ఉన్నారు. నేను ఒక్కడినే మరొక రూములో బస చేశాను. హాయిగా వేడినీళ్ల స్నానం చేసి పడుకునే ముందు ఫోను, బ్లూటూత్ సేనా చార్జ్ చేసుకుందామని చూస్తే నా దగ్గర ఉన్న ఇంటర్నేషనల్ అడాప్టర్ కనపడలేదు. వాళ్ల సామానులో కలిసిపోయిందేమో అని ఫరూఖ్ రూములో వెతికితే అక్కడా కనపడలేదు. ఒకవేళ బైకు దగ్గర వదిలేశానేమో అని పార్కింగ్ దగ్గరకి వెళ్లి చూశాను. అప్పటికే బాగా చీకటిపడింది. పార్కింగ్‌లో ఒక పెద్ద కుక్క తిరుగుతూ కనిపించింది. అది నెమ్మదిగా నా వైపుకి వచ్చింది. నాకసలే కుక్కలంటే భయం. ఈ కుక్క అరవడం కూడా లేదు. అరవని కుక్కలు కరుస్తాయని తెలిసి నాకు మరింత భయమేసింది. కాసేపు అక్కడే తచ్చాడినా కుక్క పెద్దగా పట్టించుకోలేదు. నెమ్మదిగా బైకు దగ్గరకి వెళ్లి అన్ని చోట్లా వెతికి చూశాను. అసలే చీకటి, ఎంత వెదికినా కనపడలేదు. ఇక చేసేది లేక రూములోకి వెళ్లి పడుకునేశాను.

**జూన్ 6, 2017, మంగళవారం ఉదయం**
**ఎస్కిసెహిర్, టర్కీ**

ఉదయాన్నే నిద్ర లేచి స్నానం పూర్తిచేసి అల్పాహారం కోసం లాబీలోకి వెళ్లాను. రెస్టారెంటులో ఒక అందమైన టర్కీ అమ్మాయి అందరికీ స్వాగతం చెప్తూ బఫే టేబిల్ మీద అల్పాహారం తీసుకోవలసిందిగా కోరింది. టేబిల్ మీద కోడిగుడ్లు, రకరకాల చీజ్, బ్రెడ్, జామ్, రకరకాల పండ్లు అందంగా సర్ది ఉన్నాయి. కాఫీ, టీ డికాషన్ రెండు స్టీలు జగ్గుల్లో ఉన్నాయి. డికాషన్ పోసుకుని దాంట్లో కలుపుకోవడానికి చక్కెర, పాలు ఉన్నాయి. హోటల్ చుట్టుపక్కల చాలా ఇండ్లు ఉన్నాయి. ఏ ఇంట్లో మనుషులు కనపడలేదు. ప్రతి ఇంటి పాటియోలో బట్టలు ఆరేసి ఉన్నాయి. ఎండిన బట్టలు తీసుకోవడానికి ఎవరన్నా వస్తారేమో అని చూస్తే ఎవరూ రాలేదు. రెస్టారెంటులో నాతో పాటూ ఒక యువ టర్కీ జంట మరొక ఇద్దరు మాత్రమే ఉన్నారు. నా అల్పాహారం ముగిసే సమయానికి రామ్, ఫరూఖ్ రెస్టారెంటులోకి అడుగుపెట్టారు. వాళ్లకి అల్పాహారంలో ఏవేవి బాగున్నాయో చెప్పి నేను రూము ఖాళీ చెయ్యడానికి వెళ్లాను.

మాసిన బట్టలు వేరే బాగులో వేసుకుని సామాను సర్దుకుని బైకుని చేరుకున్నాను. బైకులో సామాను సర్దే సమయంలో రాత్రి వెతుకుతున్న అడాప్టర్ కనిపించింది. ఈసారి జాగ్రత్తగా దాన్ని చార్జింగ్ చేసుకునే సామానులో దాచుకున్నాను. వీళ్లిద్దరూ తిని రావడానికి కొంచెం సమయం పడు తుంది. ఈలోపల కాసేపు సందడిగా ఉంటుందని పార్కింగ్ వెనక ఉన్న చిన్న సందులో గోడకు ఆను కుని ట్రాఫిక్ చూస్తూ నిలబడ్డాను. సైకిళ్లు, బైకులు, కార్లతో ఆ సందు రద్దీగా ఉంది. లెదర్ జాకెట్, లెదర్ పాంటు వేసుకున్న పరదేశిని అందరూ వింతగా చూస్తున్నారు. పార్కింగ్‌లో ఉన్న సెక్యూరిటీ గార్డు కుర్రవాడితో కాసేపు మాటలు కలిపాను. అతనికి ఇరవై ఏళ్లు ఉంటాయేమో? బ్రతుకుతెరువు కోసం ఇరాక్ నుండి వచ్చాడట.

అపుడే పార్కింగ్ చేరుకున్న రామ్, ఫరూఖ్ తమ సామాను బైకు మీద సర్దారు. రామ్ బైకు వెనక టైరులో గాలి తగ్గింది. పంక్చర్ అయినట్టుంది. నిన్న రాత్రి హోటలుకు దగ్గరలో ఒక బైకు రిపేర్ షాపు కనిపించింది. అక్కడకి వెళ్లి పంక్చర్ ఫిక్స్ చేసుకుందామని బయలుదేరాము. రోడ్డుకు ఎడమవైపు రిపేర్ షాపు కనిపించింది. రోడ్ మీద పార్క్ చెయ్యడానికి స్థలం లేదు. ఎదురుగా వచ్చే ట్రాఫిక్ దాటుకుని రామ్, ఫరూఖ్ కర్బ్ ఎక్కి షాపు వోనరుతో మాట్లాడారు. నేను కర్బ్ ఎక్కే సమయానికి వాళ్లిద్దరూ మళ్లీ రోడ్ మీదకెక్కారు. పక్క వీధిలో ఉన్న హోండా డీలరు దగ్గరకెళ్తున్నారని బ్లూటూతులో చెప్పారు. నేను ట్రాఫిక్ దాటే సమయానికి ఇద్దరూ బ్లూటూత్ రేంజ్ దాటేశారు. నేను దారి తప్పాను. రోడ్ పక్కన వెళ్తున్న కొందరిని హోండా డీలరు ఎక్కడ అని అడిగాను. కొంచెం ఇంగ్లీషు అర్థమైన ఒకతను దారి చెప్పాడు. నేను వెనక్కి తిరిగి అతను చెప్పిన దిశగా వెళ్తూ నో ఎంట్రీ రోడ్ మీదకి వెళ్లిపోయాను. నా ఖర్మ కాలి, అదే రోడ్ మీద కాపు కాచిన ఇద్దరు పోలీసులు నన్ను పట్టేసుకున్నారు. పోలీసులు ఇద్దరూ BMW బైకు మీద ఉన్నారు.

నా బైకుని రోడ్ పక్కగా నిలిపి బైకుకి సంబం దించిన పేపర్లు, లైసెన్స్, పాస్‌పోర్ట్ అడిగి తీసు కున్నారు.

నేను దారి తప్పానని, చూసుకోకుండా ఈ రోడ్ మీదకి వచ్చానని నచ్చజెప్పడానికి ప్రయత్నించాను. వాళ్లు నా మాటల్ని పట్టించుకోకుండా చట్టం తన పని చేసుకుపోవాలి అన్నట్టు నాకు వంద లీరాలు ఫైన్ వేసి రసీదు ఇచ్చారు. ఈలోపల ఒక తమాషా జరిగింది. కైనెటిక్ హోండాలాంటి బైకుమీద ఒక యాభై ఏళ్లున్న తండ్రి, అతని వెనక ఒక పన్నెండు, పదమూడేళ్ల వయసున్న కొడుకు అదే రోడ్ మీద వచ్చారు. వాళ్లని



కూడా పోలీసులు ఆపారు. తండ్రి వాళ్లతో గొడవ పడుతూ గట్టిగట్టిగా అరుస్తున్నాడు. కొడుకు భయ పడుతూ తండ్రి నోరు మూసేస్తూ సర్ది చెప్తున్నాడు. అతని గొడవ చూసి పోలీసులు విసుక్కుని అతన్ని వదిలేశారు. నేను కూడా గొడవ చేసి ఉంటే వదిలేసే వారేమో అనుకుని దీనంగా పోలీసుల వైపు చూస్తూ కూర్చున్నా. ఫైను ఎలా కట్టాలో చెప్పినేను ఎక్కడకి వెళ్లాలో కనుక్కుని ఒక పోలీసు నన్ను హోండా డీలరు వద్దకు తీసుకువెళ్లాడు.

హోండా షాపు వెళ్లేసరికి పంక్చర్ ఫిక్స్ చేసు కుంటున్న రామ్, ఫరూఖ్ కనిపించారు. పోలీసుకి ధన్యవాదాలు చెప్పి వాళ్లిద్దరికీ నా నో ఎంట్రీ కథ చెప్పే సరికి గట్టిగా నవ్వారు. అంతకు ముందురోజు బుర్సాలో దెబ్బతిన్న నా బైకు గేర్ రాడ్డుని కూడా మెకానిక్ సరి చేశాడు. ఆ షాపులో ఉన్న బైకుల్ని చూస్తూ ఉంటే షోరూములో ఒక పక్కగా జావా బైకు కనిపించింది. డీలరుకి జావా బైకు అంటే చాలా ఇష్టమని, అందుకే దాన్ని షోరూములో ఉంచుకుని జాగ్రత్తగా చూసుకుంటున్నాడని అతని కూతురు లైలా చెప్పింది. లైలా ఇస్తాంబుల్‌లో చదువుకుంటూ ఉంది, ఇంగ్లీషు చక్కగా మాట్లాడుతుంది.

నాకు జావా బైకు అంటే ప్రాణం. మా నాన్నకి రాజ్‌దూత్ మోటార్ సైకిలు ఉండగా నెల్లూరులో ఉంటున్న మా మెకానిక్ బావ జావా బైకు మీద తిరుగుతూ ఉండేవాడు. ఒకసారి నన్ను బైకు వెనక కూచోపెట్టి చిన్న బజారు నుండి స్టోన్‌హౌస్ వరకు తీసుకువెళ్లాడు. మలుపుల్లో బైకుని ఇంచుమించు నేల తగిలేలా వంచేవాడు. నాకు అప్పటినుండి జావా, యెజ్డీ బైకులంటే భలే ఇష్టం. 2000 సంవత్సరంలో హైదరా బాదు వెళ్లినపుడు కోఠీలో యెజ్డీ బైకు కొందామని వెళ్లాను. బేరం కుదరలేదు. రామ్‌నగర్‌లో ఉన్న ఒక మెకానిక్ షాపులో పడి ఉన్న పాత బైకుని ఒక అయిదు వేలు ఇచ్చి వారంరోజులు మనసారా నడుపుకున్నాను. ఫరూఖ్‌కి కూడా నాగపూర్‌లో చదువుకునే రోజుల్లో యెజ్డీ ఉండేదట. తన జ్ఞాపకాలను కూడా మాతో గుర్తు చేసుకున్నాడు.

ఇంగ్లీష్ మాట్లాడే అమ్మాయి దొరికేసరికి రామ్ లైలాతో, 'ఇక్కడ మంచి టర్కీ భోజనం ఎక్కడ దొరుకుతుంది?' అని అడిగాడు. నేను చూపిస్తాను పదండి అని మమ్మల్ని తీసుకుని కొన్ని సందులు దాటి ఒక చిన్న రెస్టారెంటుకి తీసుకువెళ్లింది. అక్కడ బాగుండే వంటకాలు మాకు చెప్పింది. రంజాన్ మాసం అయ్యేసరికి లైలా మాత్రం ఏమీ తినలేదు. మేము తింటున్న సమయంలో చాలా తక్కువ ఎత్తులో యుద్ధ విమానాలు తిరిగాయి. ఆందోళన పడుతున్న మమ్మల్ని చూసి, 'భయపడాల్సిన అవసరం లేదని ఇది మిలిటరీ వారి ప్రాక్టీస్,' అని చెప్పింది. భోజనం చేస్తూ టర్కీలో మేము తిరుగుతున్న ప్రదేశాలను చెప్పాము. ఎస్కిసెహిర్లో ఉన్న సైన్స్ పార్క్, జూ చూడమని మాకు సలహా ఇచ్చింది. అలాగే ఐజనోయి లో ఉన్న రోమన్ గుడిని కూడా చూడమని చెప్పింది. లైలాని తిరిగి హోండా షోరూములో దింపేసి వాళ్ల దగ్గర సెలవు తీసుకుని సైన్స్ పార్క్, జూ వైపు వెళ్లాము.

మిట్ట మధ్యాహ్నం కావడంతో ఉక్కపోతగా ఉంది. బైకు నడుస్తున్నంతసేపూ గాలి ఆడుతూ బాగానే ఉంటుంది. ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర ఆపితే చాలు, వీపు మీద కారుతున్న చమట గిలిగింతలు పెడుతూ గురుత్వాకర్షణ శక్తిని మరొకసారి ఋజువు చేస్తూ కిందకి జారుతుంది. సైన్స్ పార్క్, జూ సిటీకి ఒక గంట దూరంలో ఉంది. చెన్నైలో వీజీపీ గార్డెన్స్‌లాగా రకరకాల పూలమొక్కలతో కూడిన ఉద్యానవనం ఉంది. డిస్నీలాండ్ లాంటి కోట కూడా ఉంది. ఇందులో రకరకాల బొమ్మలు అలంకరించి ఉన్నాయి. కోట, ఉద్యానవనంలో ఎండలో బాగా తిరిగాక కాసేపు సేద తీర్చుకుని ఐజనోయి వైపు బయలుదేరాము.

సిటీ దాటిన ఒక గంటకి మా బైకులు కొండ ప్రాంతం వైపు పరుగెత్తాయి. కొండల్లో బైకు రైడింగ్ చాలా బాగుంటుంది. రోడ్ మీద మలుపులే కాకుండా చుట్టుపక్కల ప్రకృతి కూడా చాలా బాగుంది. రెండు రోజుల నుండి నడుపుతున్న బైకు కూడా బాగా అలవాటైపోయింది. చకచకా గేర్లు మారుస్తూ

ప్రయాణాన్ని బాగా ఎంజాయ్ చేశాము. కొన్ని గంటల తర్వాత కొండ అంచు మీద ఎత్తులో ఉన్న ఒక రెస్టారెంట్ కనపడగానే చాయ్ కోసం ఆగాము.

**జూన్ 6, 2017, మంగళవారం సాయంత్రం**

**ఐజనోయి, టర్కీ**

చన్నీళ్లతో మొహం కడుక్కుని రెస్టారెంట్ వరండాలో కూర్చుని అప్పటివరకు ఎంజాయ్ చేసిన బైక్ రైడింగ్ గురించి మాట్లాడుకున్నాం. మాకు చాయ్ సర్వ్ చేస్తూ, 'మీరు ఎక్కడ నుండి వచ్చారు?' అని సర్వర్ అస్లాం మా వివరాలు అడిగాడు. అస్లాం కొన్ని సంవత్సరాలు దుబాయిలో పనిచేశాడట. అక్కడ అతనితోపాటు భారతదేశం, పాకిస్తాన్‌కి చెందిన ఉద్యోగులు ఉన్నారట. మాతో తనకి తెలిసిన కొంచెం హిందీ మాట్లాడాడు. మేము కూడా మెర్హబా, తషుకర్ లాంటి కొన్ని టర్కీ మాటలు అస్లాం నుండి నేర్చుకున్నాం.

ఐజనోయి రెస్టారెంట్ నుండి మరికొన్ని గంటల ప్రయాణం. ఫరూఖ్ సెల్‌ఫోనులో మాప్ చూస్తూ ముందు వెళ్తూ ఉంటే వెనక రామ్, అతని వెనక నేను ప్రయాణించాం.

చిన్న పల్లెటూరు చేరుకున్నాం. లైలా చెప్పిన రోమన్ గుడి కోసం ఆ పల్లెటూరిలో వెతికాం. మన పల్లెటూరిలాగే చిన్న సందులు, పెంకుటిళ్లతో ఆ ఊరు ముచ్చటగా ఉంది. ఊరి మధ్యలో కొన్ని శిధిలాలు కనిపించాయి. మేము వెతుకుతున్న రోమన్ గుడి మాత్రం ఇది కాదు. దూరంగా ఒక ఇంటి కిటికీ నుండి ఒక ముసలామె మాతో ఏదో చెప్తూ ఉంది. మాకేమో అర్థం కాలేదు. అక్కడ నుండి బయలుదేరి ముందుకు వెళ్తే రోడ్ మూసేసి ఉంది. చిన్న వాగు మీద ఉన్న బ్రిడ్జి మరమ్మత్తులో ఉంది.

మూసిన రోడ్ మీద ఆగి ఎటు వెళ్లాలో ఆలోచిస్తూ ఉండగా ఫరూఖ్ నీళ్ల లోతు చూద్దామని వాగు దాటుకుంటూ అవతలి ఒడ్డుకు చేరుకున్నాడు. పెద్ద ఇబ్బంది లేదని బ్లూటూతులో చెప్పాక రామ్ కూడా నెమ్మదిగా వాగు దాటేశాడు.



ఫరూఖ్ నన్ను కూడా నెమ్మదిగా వచ్చేయమన్నాడు. ఇబ్బందిగా ఉంటే తను బైకు తీసుకువస్తానని చెప్పాడు.

నేను ఫరవాలేదు, ప్రయతిస్తాను అని చెప్పి తొందరపడ్డాను. ఇది నేను చేసిన మొదటి తప్పు.

నేను ఎండగా ఉన్నపుడు హెల్మెట్‌కి నలుపు కోటింగ్ ఉన్న వైజర్ వాడుతాను. చీకటి పడ్డాక దాన్ని తీసేస్తాను. అప్పటికి సాయంకాలం అయింది, నేను నల్ల వైజర్ తీయకుండా వాగులోకి వెళ్లాను. ఇది నేను చేసిన రెండో తప్పు.

బైకుని నీళ్లలోకి దింపి నెమ్మదిగా వెళ్తూ ఉన్నాను. అదే స్పీడులో వచ్చెయ్ అని ఎదురుగా ఫరూఖ్ చెప్తూ ఉన్నాడు. బ్రిడ్జి కింద చీకటిగా ఉండడం వల్ల నాకు కింద సరిగ్గా కనపడలేదు. లోతు తక్కువ ఉండే వైపు వెళ్లకుండా లోతు ఉన్న వైపు వెళ్లాను. లోతు పెరిగే కొద్దీ బైకు స్లో అయిపోయింది. దూరంగా ఒడ్డున ఉన్న ఫరూఖ్ లోతు తక్కువ ఉన్నవైపు రమ్మని చెప్తూ సైగలు చేస్తున్నాడు. కానీ అప్పటికే ఆలస్యం అయిపోయింది. నీళ్లలో పెద్ద బండరాయి అడ్డు తగలడంతో బండి ఎడమవైపు వాలిపోయింది. అదృష్టవశాత్తు బైకు నా మీద పడలేదు. ఎడమవైపు దిగబోతూ

నీళ్లలో జారిపడ్డాను. బట్టలంతా తడిచిపోయాయి. కిందపడిపోయిన బైకు ఇంజిన్ ఆపేశాను.

"అరే... శ్రీ గిర్‌గయా," అంటూ ఫరూఖ్ పరిగెత్తుకుంటూ నాకు సాయంగా వాగులోకి దిగాడు. ఇద్దరం కలిసి బైకు లేపుదామని ప్రయత్నించాము. బైకు మీద ఉన్న సామాను కూడా తడిచిపోవడంతో మరింత బరువుగా ఉంది. మాకు సహాయం చెయ్యడానికి రామ్ కూడా నీళ్లలోకి దిగాడు. బైకుని నిలబెట్టిన తర్వాత ఫరూఖ్ నీళ్లలోనుండి ఒడ్డుకి తీసుకెళ్లి నిలబెట్టాడు. దూరంగా ముసలామె కిటికీలో నుండి మమ్మల్ని చూస్తూ ఏదో మాట్లాడుతూనే ఉంది.

అక్కడ నుండి మరి రెండు మలుపులు తిరగగానే మేము వెతుకు తున్న రోమన్ గుడి శిథిలాలు కనిపిం చాయి. తడిచిపోయిన బట్టలు ఆరబెట్టు కుని రోమన్ శిథిలాలు చూశాము. బయటకి గుడిలాగే ఉన్నా దాని కింద స్నానపు గదులున్నాయి. అద్భుతమైన ఆ చారిత్రాత్మక ప్రదేశం దగ్గర కూర్చుని రోమన్ల, వారి చరిత్ర గురించి ముచ్చ టించుకున్నాం. రోమన్ల కాలం చెల్లి శిథిలాలు మిగిలి నట్టే సూర్యుడు అస్తమిస్తూ చీకట్లు మిగిలించాడు.

రాత్రి బస మాకు చాలా దూరంలో ఉంది. త్వరగా బయలుదేరుదామని చూస్తే నాకు ఇంకో చిక్కొచ్చి పడింది. వాగులో బైకు పడినపుడు హెడ్ లైటు పగిలిపోయింది. చీకట్లో హెడ్‌లైటు లేకుండా ప్రయాణించడం చాలా ప్రమాదకరం. దారిలో బైకు హెడ్‌లైటు దొరుకుతుందేమో అని వెతుకుతూ నిదానంగా వెళ్తూ ఉన్నాము. చీకటి పడేసరికి అన్ని మెకానిక్ షాపులు మూసేసి ఉన్నాయి.

చీకట్లో ఇక ప్రయాణం వీలుకాక ఒక పెట్రోల్ బంక్ దగ్గర ఆగాము. బంక్ పక్కనే ఒక చిన్న రెస్టారెంట్ కూడా ఉంది. అక్కడ వాతావరణం అంతా ఒక పంజాబీ ధాబాలాగా ఉంది. ట్రక్ డ్రైవర్లు కూడా అక్కడ ఆగుతూ రెస్టారెంట్ ఆవరణలో ఉన్న నులక మంచాలపై కూర్చున్నారు. ప్రతి మంచం ముందు ఒక బెంచి వేసి దాని మీద నీళ్లు, టీ జగ్గులున్నాయి. వాటితో పాటూ ఒక డబ్బాలో బ్రెడ్‌ముక్కలు పెట్టాడు. చికెన్ కర్రీలాంటి వంటకం మాకు వడ్డించాడు. ఆ పెట్రోల్ బంకులోనే నా బైకుకి కావలసిన హెడ్ లైటు కూడా దొరికింది. బైకులోనే ఉన్న టూల్ కిట్ తీసుకుని కొత్త హెడ్ లైటుని ఫరూఖ్ బిగించాడు. అక్కడకి దగ్గరలోనే ఉన్న ఉసాకా పట్టణంలో ఆ రాత్రికి బస చేశాము. తడిచిపోయిన బట్టలు రూమునిండా ఆరేసుకుని అలిసిపోయిన శరీరాలకి విశ్రాంతి ఇచ్చాము.

(సశేషం)

COOLPHABETS.COM



We help kids learn their native alphabet through beautifully designed everyday objects

T-Shirts . Mugs . Totes . iPhone Cases . iPad Cases . Pillows . Posters

# అనిల్ ఎస్. రాయల్

# రాక్షస గీతం




"సత్యం అనేదొక స్థిర భ్రాంతి"

-ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

చెవులు చిల్లులు పడే శబ్దం. దాన్ననుసరిస్తూ, కాలం నివ్వెరపోయినట్లు క్షణమాత్రపు నిశ్శబ్దం. మరుక్షణం మిన్నంటిన రోదనలు.

దట్టంగా పొగ. చెదురు మదురుగా మంటలు. చిందర వందరైన పరిసరాలు. ఛిద్రమైన శరీరాలు. వాటి నుండి రక్తపు చుక్కలు పైకెగరసాగాయి. ఒకటి, రెండు, పది, వంద. చూస్తూండగానే చిక్కబడ్డాయవి. నేలమీంచి నింగిలోకి కుండపోతగా రుధిర వర్షం కురవసాగింది. ఆకాశాన్ని చీలుస్తూ నల్లటి మెరుపొకటి మెరిసింది. సమీపంలో పిడుగు పడింది. దిక్కులు పిక్కటిల్లిన చప్పుడుతో దిగ్గున మెలకువ వచ్చింది.

ఎప్పుడూ వచ్చేదే. అయినా అలవాటవని కల. పదే పదే అదే దృశ్యం. మానవత్వం మాయమైన మారణహోమం. రక్తంతో రాసిన రాక్షసగీతం.

అది నా ఉనికి దేనికో విప్పి చెప్పిన విస్ఫోటనం.

నిశ్చలంగా పైకప్పుని చూస్తూ పడుకుండి పోయాను  అది కలో, మెలకువో తెలీని అయోమయంలో.

మేలుకోవటమంటే వాస్తవంలోకి వళ్లు విరుచుకోవటమా, లేక ఒక కలలోంచి మరో కలలోకి కళ్లు తెరుచుకోవటమా?

ఇదీ కలే ఐతే మరి ఏది నిజం?

"నువ్వేది నమ్మితే నీకదే నిజం," అన్నాడెవరో మేధావి.

నిజమేనేమో. సత్యం సైతం సాపేక్షం! అందుకే లోకమంతా ఈ అరాచకత్వం. ఎవడికి నచ్చింది వాడు నిజంగా నమ్మేసి ఎదుటోడి నెత్తిన రుద్దేసే నైజం. అందులోంచి పుట్టేది ముందుగా పిడివాదం. ఆ తర్వాత అతివాదం. అది ముదిరితే ఉన్మాదం. అదీ ముదిరితే

ఉగ్రవాదం.

ఆలోచనల్ని బలవంతంగా అవతలకి నెడుతూ మెల్లిగా లేచాను.

మరోరోజు మొదలయింది.

❖


'అవకాశం దొరకాలే కానీ వాణ్ని అడ్డంగా నరికేసి ఆమెని సొంతం చేసుకుంటా,' అనుకున్నాడు వాడు పెదాలు చప్పరిస్తూ.

ఇరవైలోపే వాడి వయసు. ఇంజనీరింగ్ విద్యార్థి వాలకం. చిరిగిన జీన్స్, చింపిరి జుత్తు, ఓ చేతిలో సిగరెట్, ఇంకో చేతిలో కాఫీ కప్, వీపున బ్యాక్‌పాక్. నిర్లక్ష్యానికి నిలువెత్తు రూపం. యమహా మీద ఠీవిగా తిష్ఠవేసి నల్ల కళ్లద్దాల మాటు నుండి నిష్ఠగా అటే చూస్తున్నాడు.

నేనూ అటు చూశాను. నాలుగు టేబుల్స్ అవతలొక పడుచు జంట. భార్యాభర్తల్లా ఉన్నారు. ఎదురెదురుగా మౌనంగా కూర్చుని ఒకే కప్పులో కాఫీ పంచుకు తాగుతున్నారు. ఆ యువతి సౌందర్యానికి నిర్వచనం. ఆమె భర్త పోతురాజు ప్రతిరూపం.

చింపిరిజుత్తు వైపు చూపు తిప్పాను. వాడింకా పెదాలు చప్పరిస్తూనే మర్డర్ ఎలా చెయ్యాలో, ఆ తర్వాత ఆమెతో ఏం చెయ్యాలో ఆలోచిస్తున్నాడు. ఆమె వాడికన్నా ఆరేడేళ్లు పెద్దదయ్యుంటుంది. కానీ అది వాడి ఆలోచనలకి అడ్డురాని వివరం. ఈ రకం తరచూ తారసపడేదే. ఊహల్లో చెలరేగటమే తప్ప వాటి అమలుకి తెగించే రకం కాదు. ప్రమాదరహితం.

వాడినొదిలేసి ఆ పక్కనే ఉన్న టేబుల్‌వైపు చూశాను. అక్కడో ముగ్గురు అమ్మాయిలు. ఇవీ కాలేజ్ స్టూడెంట్స్ వాలకాలే. కాఫీ కోసం నిరీక్షిస్తూ మొబైల్‌ఫోన్లతో కాలక్షేపం చేస్తున్నారు. అలవాటుగా వాళ్ల బుర్రల్లోకి చూశాను. నిమిషంలోపే అర్థమైపోయింది. పోసుకోలు కబుర్లు. ఎదురు బొదురుగా కూర్చుని ఒకరితో ఒకరు వాట్సాప్‌లో చాట్ చేస్తున్న నవతరం ప్రతినిధులు. హార్మ్‌లెస్ క్రీచర్స్.





వాళ్లమీంచి దృష్టి అటుగా వెళుతున్న యువకుడి మీదకి మళ్లింది. ముప్పయ్యేళ్లుంటా

యేమో. వడివడిగా నడుస్తూ ఫోన్‌లో మాట్లాడుతున్నాడు. అతడి కవళికలు అనుమానాస్పదంగా తోచాయి. ఏమన్నా విశేషమా? వెంటనే అతడిని స్కాన్ చేశాను. ఫ్యామిలీ మాటర్. పట్టించుకోనవసరం లేదు. మరొకరి మీదకి దృష్టి మరల్చబోతూండగా అతను చటుక్కున ఆగి పోయాడు. నేనూ ఆగిపోయాను. ఆ పక్కనే దట్టంగా విరిసిన పూలమొక్క. అందులో ఒక పువ్వు నుండి తేనె గ్రోలుతూ నీలిరంగు బుల్లిపిట్ట. నగరాల్లో అరుదైన దృశ్యం. అంత హడావిడిలోనూ అది చూసి ఆగిపోయాడంటే వీడెవడో భావుకుడిలా ఉన్నాడు. ఆటవిడుపుగా అతడిని గమనించాను. నాకూ కాసేపు కాలక్షేపం కావాలిగా.

అతను ఫోన్ మాట్లాడటం ఆపేసి, అదే ఫోన్‌తో ఆ పిట్టని ఫోటో తీసుకుని, తిరిగి ఫోన్‌లో మాట్లాడుతూ వడి నడక ప్రారంభించాడు. ప్రస్తుతాన్ని చిత్రాల్లో చెరపట్టి ఆస్వాదన భావికి వాయిదావేసే ఆధునిక భావుకుడు!

కాలక్షేపం కట్టిపెట్టి, అతన్నొదిలేసి చుట్టూ పరికించాను. ఆ పరిసరాల్లో అలల్లా తేలుతున్న ఆలోచనల్ని అలవాటుగా పరిశీలిస్తూ, ప్రమాదకరమైనవేమన్నా ఉన్నాయేమోనని అలవోకగా పరీక్షిస్తూ. నగరంలో నలుగురూ చేరే ప్రముఖ ప్రదేశాల్లో స్కానింగ్ చెయ్యటం నా బాధ్యత. సిటీ నడిబొడ్డునున్న పార్కులో, సదా రద్దీగా ఉండే కాఫీ షాపు ముందు అదే పనిలో ఉన్నానిప్పుడు. షాపు ముందు పచ్చటి పచ్చిక బయలు. దాని మీద పాతికదాకా టేబుళ్లు. వాటి చుట్టూ ముసిరిన జనం. వాళ్ల నీడలు సాయంత్రపు నీరెండలో సాగిపోయి నాట్యమాడుతున్నాయి. వాతావరణం వందలాది ఆలోచనల్తో, వాటి నుండి విడుదలైన భావాలతో కంగాళీగా వుంది. ఆవేశం, ఆక్రోశం, అవమానం, అనుమానం, అసూయ, అపనమ్మకం మొదలైన ప్రతికూల భావన లదే మెజారిటీ. అదేంటోగానీ, మనుషులకి ఆనందం పొందటానికంటే ఆవేదన చెందటానికి, అసంతృప్తిగా ఉండటానికే ఎక్కువ కారణాలు దొరుకుతాయి! అదిగదిగో, అక్కడో అమాయకత్వం, ఇక్కడో అల్పానందం కూడా బిక్కుబిక్కుమంటున్నాయి. ఇవి కాదు నాక్కావలసింది, ఇంతకన్నా ముఖ్యమైనవి అమానుషమైనవి. అదేంటక్కడ ఆత్మహత్య తలపు? పట్టించుకోనవసరం లేదు. ఆ మధ్య టేబుల్ దగ్గరున్నోడి తలని అపరాధపుటాలోచనేదో తొలిచేస్తోంది. అదేంటో చూద్దాం. ఇంకాసేపట్లో భార్యని హత్య చెయ్యటానికి కిరాయి హంతకుడిని పురమాయించి ఎలిబీ కోసం ఇక్కడొచ్చి కూర్చున్న అనుమానపు మొగుడి తలపు. అది వాడి వ్యక్తిగత వ్యవహారం. నాకు సంబంధించింది కాదు. ఇలాంటివాటిలో కలగజేసుకుని జరగబోయే నేరాన్ని ఆపాలనే ఉంటుంది. కానీ ఏజెన్సీ ఒప్పుకోదు.



పావుగంట పైగా స్కాన్ చేసినా కలవరపెట్టే ఆలోచనలేవీ కనబడలేదు. అక్కడ రకరకాల మనుషులున్నారు. దాదాపు అందరూ మొబైల్ ఫోన్లలోనూ, టాబ్లెట్లలోనూ ముఖాలు దూర్చేసి వున్నారు. పొరుగింటి మనుషుల్ని పలకరించే ఆసక్తి లేకున్నా ముఖ పరిచయం లేని మిత్రుల రోజువారీ ముచ్చట్లు మాత్రం క్రమం తప్పక తెలుసుకునే వాళ్లు. అన్ని సమయాల్లోనూ అన్ని విషయాలతోనూ కనెక్టెడ్‌గా ఉండే తహతహతో చుట్టూ ఉన్న ప్రపంచం నుండి డిస్కనెక్ట్ అయిపోయినోళ్లు. ఇ-మెయిళ్లు, ఎస్సెమ్మెస్‌లు, పోస్ట్‌లు, లైక్‌లు, పోక్‌లు, ఫోటోలు, వీడియోలు, ట్వీట్‌లు, ట్యాగ్‌లు, డౌన్‌లోడ్‌లు, అప్‌లోడ్‌లు, యాప్స్, గేమ్స్, ఫీడ్స్ కిందటి తరం వినైనా ఎరగని విశేషాల్లో, విషాల్లో నిండా మునిగిన జనం. వాస్తవలోకాన్నొదిలేసి సైబర్ వాస్తవంలో ముసుగులు కప్పుకు సంచరించే వెర్రితనం.

ముగుసులు. లేనిదెక్కడ?

ఇంటర్నెట్‌లోనే కాదు, ఈ లోకంనిండా ఉందీ ముసుగు మనుషులే. అందరు మనుషులకీ అవతలి వ్యక్తి ముసుగు తొలగించి, వాడి మదిలో మెదిలే వికృతాలోచనల్ని చదివే శక్తి ఉంటే? అప్పుడిక ప్రపంచంలో రహస్యాలుండవు. మోసాలుండవు. ఇన్ని నేరా

లుండవు. కమ్యూనికేషన్ గ్యాప్స్ ఉండవు. మాటతో పనుండదు. పిల్లల మనసెరగని తల్లిదండ్రు లుండరు. తలలో పుట్టే తలపులకి మరుగన్నది లేనినాడు భయం తోనో, సిగ్గుతోనో వాటిని నియంత్రించటం మనుషులు నేర్చుకుంటారు. మెరుగుపడతారు. ప్రపంచానికిక నాలాంటివారితో పనుండదు. నా శక్తికేం ప్రత్యేకతుండదు.

శక్తి.

ఈ శక్తి నాకెందుకొచ్చిందో తెలీదు. ఎప్పు డొచ్చిందో మాత్రం లీలగా గుర్తుంది.

మొట్టమొదటిసారి నేను చదివింది అమ్మ ఆలోచనల్ని. అప్పుడు నాకు ఐదేళ్లుంటాయి. ఆలో చనల్ని చదవటం అనేదొక అద్భుతమైన విషయమని తెలీని వయసు. యధాలాపంగా అమ్మ మనసులో ఏముందో చదివేసి బయటకు చెప్పేయటం, దానికామె ఆశ్చర్యపడిపోవటం, మళ్లీ చదవమనటం, నేను మరో మారామెని ఆశ్చర్యపరచటం, ఆ సాయంత్రం అంతా ఇద్దరం అదే పనిలో ఉండటం ఇంతే గుర్తుంది. ఆ వయసులో నాకదొక ఆటలా మాత్రమే తోచింది. తర్వాత మరి కొన్నిసార్లూ అమ్మ ఆలోచనలు చదివి చెప్పాను. అయితే, ఆమె మొదట్లో చూపించిన ఆసక్తి తర్వాత చూపకపోగా చిరాకుపడింది. నేను చిన్నబుచ్చు కున్నాను. ఎందుకో బోధపడకపోయినా, ఆమె ఆలోచనలు నేనలా చదివేయటం అమ్మకి ఇష్టం లేదని అర్థమయింది. దాంతో ఆమె దగ్గర నా శక్తి ప్రదర్శిం చటం మానేశాను. మొదట్లో అనుమానించినా, మెల్ల మెల్లగా ఆమె కూడా నాకా శక్తి ఎంత చిత్రంగా వచ్చిందో అంత చిత్రంగానూ మాయమైపోయిం దనుకుని కాలక్రమంలో ఆ విషయం మర్చిపోయింది.

అమ్మకి తెలీని సంగతేంటంటే నా శక్తి రోజు రోజుకీ పెరిగిపోసాగింది. మొదట్లో ఆమెని మాత్రమే చదవగలిగిన నేను, కాలం గడిచేకొద్దీ ఇతరులనీ చదివేయసాగాను. అతి సమీపంలో ఉన్నవారి నుండి రెండు వందల మీటర్ల రేడియస్‌లో ఉన్న ప్రతి మనిషినీ చదవగలిగేవరకూ నా పరిధి విస్తరించింది. అందరిని చదవటం వల్లనో ఏమో, నాకు వయసుకి మించిన పరిపక్వత అబ్బింది. ఏడేళ్లొచ్చేటప్పటికే ఓ విషయం అర్థమైపోయింది- పరాయి వ్యక్తి తన మస్తిష్కంలోకి చొరబడి అందులో ఏముందో కనిపెట్టేయటం ఏ మనిషీ ఇష్టపడడు. మరి నాకీ శక్తున్న విషయం అందరికీ తెలిసిపోతే? ఇక నన్నెవరూ మనిషిలా చూడరు. నేనంటే భయమే తప్ప ఇష్టం, ప్రేమ ఎవరికీ ఉండవు. ఆ ఆలోచన భరించలేకపోయేవాడిని. అందు వల్ల నా వింత శక్తి సంగతి ఎవరికీ తెలియకుండా దాచాలని నిర్ణయించుకున్నాను. దానికోసం చాలా కష్టపడాల్సొచ్చింది. నలుగురిలోకీ వెళ్లటం ఆలస్యం అన్ని దిక్కుల నుండీ ఆలోచనలు కమ్ముకునేవి. కళ్లు మూసుకుంటే లోకాన్ని చూడకుండా ఉండొచ్చు గానీ దాన్ని వినకుండా ఉండలేం. నావరకూ పరుల ఆలోచనలూ అంతే. వద్దన్నా వచ్చేసి మనోఫలకంపై వాలతాయి. వాటిని ఆపటం నా చేతిలో లేదు. వేలాది జోరీగలు చుట్టుముట్టినట్లు ఒకటే రొద. తల దిమ్మెక్కి పోయేది. తప్పించుకోటానికి ఒకే దారి కనపడింది. ఆ జోరీగల్లో ఒకదాన్నెంచుకుని దాని మీదనే ఫోకస్ చేసేవాడిని. తక్కినవి నేపథ్యంలోకెళ్లి రొదపెట్టేవి. గుడ్డిలో మెల్లగా ఉండేది.

అలా, టీనేజ్‌కొచ్చేసరికి వేల మనసులు చదివేశాను. ఆ క్రమంలో నాకో గొప్ప సత్యం బోధ పడింది. కనిపించేదంతా మిథ్య. కనిపించనిదే నిజం. అది ఎవరికీ నచ్చదు. అందుకే ఈ నాటకాలు, బూటకాలు. కని పెంచిన ప్రేమలో ఉండేదీ 'నా' అనే స్వార్థమే. స్వచ్ఛమైన ప్రేమ లేనేలేదు. అదుంటే కవిత్వంతో పనుండేది కాదు. పైకి మామూలుగా కనపడే ప్రతి వ్యక్తి లోపలా పూర్తి భిన్నమైన మరో వ్యక్తి దాగుంటాడు. వాడి ఆలోచనలు అనంతం. చేతలు అనూహ్యం. ఆ పుర్రెలో ఎప్పుడు ఏ బుద్ధి ఎందుకు పుడుతుందో వివరించటం అసాధ్యం. మనిషి కళ్లకి కనిపించే విశ్వం పొడవు, వెడల్పు, లోతు, కాలా లనే పరిధుల మధ్య గిరిగీసి బంధించబడ్డ మరుగుజ్జు లోకమైతే, ఆ పరిధులకవతలుంది మరోప్రపంచం. అది మంచికీ చెడుకీ మధ్య, నలుపుకీ తెలుపుకీ నడుమ, మానవ మస్తిష్కంలో కొలువైన అవధుల్లేని


ఊహాలోకం. దాని లోతు కొలవటానికి కాంతి సంవత్సరాలు చాలవు. ఆ చీకటి లోకాల్లోకి నేను తొంగి చూశాను. పువ్వుల్లా విచ్చుకు నవ్వే వదనాల వెనక నక్కిన గాజు ముళ్లు. ఎంత తరచి చూస్తే అంత లోతుగా చీరేసేవి. ఆ బాధ పైకి కనపడకుండా తొక్కిపట్టటమో నరకం. అదో నిరంతర సంఘర్షణ. దాని ధాటికి స్థితిభ్రాంతికి లోనయ్యేవాడిని. చిన్న చిన్న విషయాలు మర్చిపోయేవాడిని. వేర్వేరు సంఘటనల్ని కలగలిపేసి గందరగోళపడిపోయేవాడిని.

అయితే వాటిని మించిన సమస్య వేరే ఉంది. తండ్రి లేకుండా పెరగటాన, అమ్మకి నేనొక్కడినే కావటాన, ఒంటరి నడకలో అలుపెంతో నాకు తెలుసు. 'నా వాళ్లు' అనే మాట విలువెంతో మరింత బాగా తెలుసు. కానీ నా శక్తి పుణ్యాన, నా వాళ్లనుకునే వాళ్లంతా లోలోపల నన్నేమనుకుంటున్నారో గ్రహించాక వాళ్లతో అంతకు ముందులా ఉండలేకపోయేవాడిని. ఈ లోకంలో నేనో ఏకాకిగా మిగిలిపోతానేమోననే భయం వెంటాడేది. దానికి విరుగుడుగా నా వాళ్ల ఆలోచనలు పొరపాటున కూడా చదవకూడదనే నిర్ణయం పుట్టింది. వద్దనుకున్నవారి ఆలోచనల్ని వదిలేయగలిగే నిగ్రహం సాధించటానికి కిందామీదా పడ్డాను. కానీ చివరికి సాధించాను. నా వైట్ లిస్ట్‌లో అతి కొద్ది పేర్లే ఉండేవి.

వాటిలో ఒకటి షాహిదా.

తను ఇంజనీరింగ్‌లో నా సహచరి. చూపులు కలిసిన తొలిసారే మా మధ్య ఆకర్షణేదో మొగ్గ తొడిగింది. ఆమె ఆలోచనలు చదవకూడదన్న స్థిర నిశ్చయానికి ఆ క్షణమే వచ్చేశాను. పరిచయం ప్రేమగా మారటానికి ఎక్కువరోజులు పట్టలేదు. చదువు పూర్తయ్యాక అమ్మని ఒప్పించి షాహిదాని పెళ్లాడటానికి కాస్త కష్టపడాల్సొచ్చింది. మొదట్లో ఇద్దరి మతాలూ వేరని అమ్మ బెట్టు చేసినా, తర్వాత తనే మెట్టు దిగింది. పెళ్లయ్యాక, అప్పుడప్పుడూ షాహిదా మనసులో ఏముందో చదివి తెలుసుకోవాలన్న కోరిక తలెత్తినా, దాన్ని తొక్కిపట్టేసేవాడిని.

అదెంత పెద్ద తప్పో తర్వాతెప్పటికో తెలిసింది.



అప్పటికే ఆలస్యమయింది.

తల విదిలిస్తూ, స్కానింగ్ కొనసాగించాను. చుట్టూ జనాలు ఎవరి ఆలోచనల్లో వాళ్లు మునిగున్నారు. ఆశలు, అసూయలు, కోరికలు, కోపాలు, వల్గారిటీస్, పెర్వర్షన్స్ అన్నీ వాళ్ల తలపుల్లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోతున్నాయి. అవన్నీ నేను వింటున్నానని తెలిస్తే? అప్పుడా ఆలోచనలకి కళ్లాలేస్తారా? నో. నా మీద దాడికొస్తారు. తమ ప్రైవసీ హక్కుకి భంగం కలిగించానంటూ రాద్ధాంతం చేస్తారు. ఈ కారణంగానే ఏజెన్సీ అజ్ఞాతంలో ఉండిపోయింది.

ఇందాకెప్పుడో తెచ్చుకున్న కాఫీ చల్లారిపోయింది. మరో కాఫీ కోసం లేచెళ్లి కౌంటర్‌లో ఆర్డరిచ్చి, అదొచ్చేలోపు ఎదురుగా గోడకున్న టీవీలో స్క్రోలింగ్ న్యూస్ చదవసాగాను. 'ప్రత్యేక హోదా సాధించి తీరతాం -చంద్రబాబు', 'విదేశాల నుండి నల్లధనం వెనక్కి రప్పిస్తాం -నరేంద్రమోదీ', 'త్వరలోనే మెగాస్టార్ నూట యాభయ్యో సినిమా ప్రకటన -రామ్ చరణ్', 'ఈ దేశంలో పుట్టినోళ్లందరూ జై శ్రీరామ్ అనాల్సిందే -సాధు మహరాజ్'. రెండేళ్ల నుండీ రోజు మార్చి రోజు ఇదే బ్రేకింగ్ న్యూస్! కానీ సామూహిక అత్యాచారాలు, సంఘవిద్రోహ చర్యల వార్తల కన్నా ఇవే మెరుగు.

కాఫీ వచ్చింది. తీసుకుని వెనక్కొచ్చి ఇందాకటి టేబుల్ వద్దే కూర్చుని తాగబోతోండగా తలలో చిన్న మెరుపు మెరిసింది. లిప్తపాటు మెదడు మొద్దుబారింది.

సందేశాలు రాబోతున్న సూచన. ఏజెన్సీ నుండి.

కాఫీ కప్పు కిందపెట్టి కళ్లు మూసుకున్నాను, అంతఃచక్షువులకి అల్లంత దూరంలో కనబడుతున్న సూక్ష్మబిందువు మీదకి ఫోకస్ లాక్ చేయటానికి ప్రయత్నిస్తూ. కొత్తలో ఈ పని చేయటానికి రెండు నిమిషాల పైగా పట్టేది. ఇప్పుడు రెండే సెకన్లు.

ఫోకస్ లాక్ అవగానే సందేశాలు డౌన్‌లోడ్

కావటం మొదలయింది. మొదటగా ఎవరిదో ఫోటో వచ్చింది. అంత స్పష్టంగా లేదు. పురుషాకారం అని మాత్రం తెలుస్తోంది. నాతో సహా ఎవడైనా కావచ్చు. టెలీపతీ ద్వారా శబ్ద సంకేతాలొచ్చినంత స్పష్టంగా చిత్రాలు రావు. ఇంత అస్పష్టమైన ఫోటోలతో ఉప యోగం ఉండదు, కానీ టార్గెట్ ఎలా ఉంటుందో అసలుకే తెలీకపోవటం కన్నా ఇది మెరుగని ఏజెన్సీ వాదన.

ఫోటోని పక్కకి నెట్టేసి, తక్కిన సందేశాలని జాగ్రత్తగా విన్నాను. ఏదో రామదండు అట. కన్నుకి కన్ను, పన్నుకి పన్ను సిద్ధాంతంతో కొత్తగా పుట్టు కొచ్చిన మతోన్మాద మూక! మక్కా మసీదులో పేలుళ్ల పథకం. ముహూర్తం రేపే. దాని సూత్రధారుల పని మిగిలిన ఏజెంట్స్ చూసుకుంటారు. ప్రధాన పాత్రధారి పని మాత్రం నేను పట్టాలి. అందుకు అనువైన స్థలం కూడా సూచించబడింది. ఆ ప్రాంతం నాకు చిరపరి చితమైనదే. అయినా కూడా ఓసారి ఫోన్‌లో ఆ ప్రాంతానికి సంబంధించిన తాజా మాప్ తెరిచి పరిశీ లించాను. నేను చివరిసారిగా అటువైపు వెళ్లి చాన్నాళ్ల యింది. ఈమధ్యకాలంలో అక్కడ ఏమేం మార్పు లొచ్చాయో తెలుసుకోవటం అత్యావశ్యకం.

మాప్ పని పూర్తయ్యాక మళ్లీ కళ్లు మూసుకుని మిగిలిన వివరాలు విన్నాను. ఆఖర్లో వినపడింది వాడి పేరు.

చిరంజీవి.


❖

అరగంటగా అక్కడ కాపుకాస్తున్నాను. తమ అమానుష పథకాన్ని అమలుచేసే క్రమంలో- అర్ధరాత్రి దాటాక చిరంజీవి నగరంలో అడుగుపెడతాడని, ఇదే దారిగుండా తన షెల్టర్‌కి వెళతాడని ఏజెన్సీ పంపిన సందేశం. కచ్చితంగా ఏ వేళకొస్తాడో తెలీదు. ఎంత సేపు నిరీక్షించాలో?

అది నగరానికి దూరంగా విసిరేసినట్లున్న పారి శ్రామికవాడ. పగలు హడావిడిగా ఉండే ఆ ప్రాంతం అర్ధరాత్రయ్యేసరికి నిర్మానుష్యంగా మారిపోతుంది. అక్కడక్కడా భవనాలు. వాటి మధ్యగా ఓ డొంకదారి. దాని పక్కనున్న తుప్పలూ పొదలే తప్ప చెట్లూ చేమలూ పెద్దగా లేవు. కొన్ని భవనాల్లో విద్యుద్దీపాలు వెలుగుతున్నాయి. నేనున్న ప్రాంతం మాత్రం చీకట్లో మునిగుంది, మతం చీకటి కమ్మేసిన మనుషుల్ని గుర్తుచేస్తూ.

ఏదో ద్విచక్ర వాహనం ఇటుగా వస్తోంది. డుగు డుగు శబ్దం. ఎన్‌ఫీల్డ్. దాని మీద ఒక్కడే ఉన్నాడు. చిరంజీవి?

డొంకదారి పక్కనున్న పొదల వెనక నక్కి కూర్చుని స్కానింగ్ మొదలుపెట్టాను. ఊఁహు. చిరంజీవి కాదు. శృంగారతార సినిమా సెకండ్ షోకెళ్లి వస్తున్న రసిక ప్రేక్షకుడు. వాడి ఆలోచనలు అమాను షంగా లేవు. అసహ్యంగా వున్నాయి. వాటితో ఎవరికీ ప్రమాదం లేదు. ఉంటేగింటే వాడికే. అది కూడా, వాడి బుర్ర లో ప్రస్తుతం ఏముందో చదవ గలిగే శక్తి వాడి పెళ్లానికుంటేనే.



నన్నెప్పుడూ ఓ సందేహం తొలిచేది. ఈ శక్తి నాకొక్కడికే ఉందా, లేక నావంటివాళ్లు ఇంకా వున్నారా? ఉంటే, వాళ్ల మనసులతో సంభాషించటం సాధ్యమవుతుందా? ఆ ప్రశ్న నన్ను ఎన్నో రోజులు వెంటాడింది. చివరికో రోజు సమాధానం దొరికింది. దానికి నెలముందో దారుణం జరిగింది.

ఆ రోజు అన్ని రోజుల్లాగే నగరమంతటా నాన్నలు ఆఫీసులకెళ్లారు. అమ్మలు షాపింగ్‌కెళ్లారు. భార్యాభర్తలు సినిమాలకెళ్లారు. పిల్లలు ప్లేగ్రౌండ్స్ కెళ్లారు. ప్రేమికులు పార్కులకెళ్లారు.

వాళ్లలో చాలామంది తిరిగి ఇంటికి రాలేదు.

అమ్మ కూడా.

ఆ సాయంత్రం ఆమె మందుల కోసం మెడికల్ షాపు కెళ్లింది, నాకు కుదరకపోవటంతో.

దారిలోనే నకుల్ చాట్‌హౌస్. దాన్ని దాటుతూ ఉండగా ఆమె పక్కనే మొదటి బాంబు పేలింది. ఆ తర్వాత పది నిమిషాల వ్యవధిలో నగరంలో వరుసగా మరిన్ని పేలుళ్లు. వందల్లో మృతులు.

ఏం పాపం చేశారు వాళ్లు? లోపాల పుట్టలే కావచ్చు. కానీ మనుషులు వాళ్లు. నాలాంటి మనుషులు. బతకటం వాళ్ల హక్కు. దాన్ని లాక్కునే వాళ్లు మనుషులు కారు. నరరూప రాక్షసులు. నరికేయాలి వాళ్లని.

ఆవేదనలోంచి ఆవేశం. అందులోంచి ఆలోచన. నా శక్తితో ఏదన్నా చెయ్యలేనా? ఇలాంటివి జరగ కుండా ఆపలేనా? బహుశా, నేనిలా ఉండటానికో కారణముందేమో. అది, ఇదేనేమో!

ఆ రాత్రి పిచ్చివాడిలా నగరమంతా తిరిగాను. బాంబు పేలిన ప్రతిచోటికీ వెళ్లాను. అన్నిచోట్లా రాక్షస గీతాలాపన. ఏదో చెయ్యాలి. ఈ ఘోరం మళ్లీ జరక్కుండా నా శక్తిని అడ్డేయాలి. కానీ ఎలా?

సమాధానం నెల తర్వాత వెదుక్కుంటూ వచ్చింది ఏజెన్సీ నుండి.

ప్రపంచంలో ఎక్కడెక్కడో ఉండే టెలీపతిక్స్ సభ్యులుగా, ప్రభుత్వాల ప్రమేయం లేకుండా నడిచే అజ్ఞాత సంస్థ ఏజెన్సీ. మైండ్ రీడింగ్ ద్వారా ఉగ్రవాద కార్యకలాపాల ఆచూకీ పట్టేసి వాటిని నిరోధించటం దాని పని. చాలా రోజులుగా నా మనసుపై నిఘా వుంచి, నా శక్తిని మంచికోసం వాడాలన్న తపన చూసి, తమలో ఒకరు కమ్మనే ఆహ్వానం పంపింది ఏజెన్సీ. అంగీకరించటానికి అరక్షణం కన్నా ఆలోచించలేదు.

ఆనందం.

నేను ఒంటరిని కాను. ఉత్పరివర్తనాన్నో, ప్రకృతి వైపరీత్యాన్నో కాను. నాలాంటి వారు మరిందరూ వున్నారన్న ఆనందం.

అది నాలుగు నిమిషాలే.

సభ్యత్వానికి సమ్మతం తెలిపిన వెంటనే ఏజెన్సీ నుండొచ్చిన రెండో సందేశం నన్ను కలవరపరచింది: 'నీ భార్య మనసు చదువు.'

ఎందుకో అర్థం కాలేదు. అన్యమనస్కంగా, అయిష్టంగా ఆ పని చేశాను.

దిగ్భ్రమ!

షాహిదాని వైట్ లిస్ట్ చేసి ఎంత తప్పు చేశానో వెంటనే అర్థమయింది.

ఆలస్యం చెయ్యకుండా ఆ తప్పుకి పరిహారం చెల్లించాను.

నాటి నుండీ, ఎదురైన ప్రతి వ్యక్తి ఆలోచనలూ చదవసాగాను. ఉగ్రవాద కుట్రల్ని పసిగట్టటం, వాటిని ఏజెన్సీతో పంచుకోవటం, కుదిరితే కుట్రదారుల్ని మట్టుపెట్టటం- ఇదే నా పని. ఆ జాబితాలో ఇప్పటికే ఐదురుగున్నారు.

చిరంజీవి ఆరోవాడు.

వచ్చేది వాడేనా?

రోడ్డు మీద దూరంగా ఏదో ఆకారం, వేగంగా ఇటే నడిచొస్తూ.

పొదలమాటున సర్దుక్కూర్చుని స్కానింగ్ మొదలుపెట్టాను. పదే క్షణాల్లో తెలిసిపోయింది.

వాడే.

వాడి మనసులో రేపు సాయంత్రం మక్కా మసీదు సూసైడ్ బాంబింగ్.

నేనుండగా ఆ పథకం అమలయ్యే ప్రసక్తే లేదు.

పొదల వెనక పొజిషన్ తీసుకుని సిద్ధంగా వున్నాను. వాడు నన్ను దాటి రెండడుగులు వెయ్యగానే వెనక నుండి లంఘించి మీదకి దూకాను. వాడు నేల మీద బోర్లాపడ్డాడు. ఊహించని దాడికి విస్తుపోతూ వెనక్కితిరిగాడు. అంత దగ్గర నుండి మసక వెలుగు లోనూ వాడి ముఖం స్పష్టంగా కనబడింది. గెడ్డం పెంచి, మీసాలు తీసేసి, మహమ్మదీయుడిలా అగు పిస్తున్నాడు.

మసీదు ముంగిట ఎవరికీ అనుమానం రాకుండా బాగానే వేశావురా మారువేషం!

అంతలోనే వాడు నోరు తెరిచాడు. అయో మయం నటిస్తూ అడిగాడు. “కోన్ హే తూ? ఏం కావాలి?”.

హైదరబాదీ యాస కూడా బాగానే పలికిస్తున్నా వురా. కానీ నన్ను ఏమార్చలేవు.

“నీ ప్రాణం,” అంటూ ఒకచేత్తో వాడిని నేలకేసి తొక్కిపడుతూ రెండో చేత్తో ఆయుధం బయటకి లాగాను. వాడి కళ్లలో అయోమయం స్థానంలో భయం చోటుచేసుకుంది. కీచుగొంతుతో అరుస్తూ నన్ను నెట్టేయబోయాడు. కానీ నా బలం ముందు వాడి శక్తి చాల్లేదు.

“దొరికిపోయావు చిరంజీవీ. నీ పథకం పారదిక,” అంటూ ఆయుధం పైకెత్తాను.

“యే చిరంజీవీ కోన్? నేను రియాజ్ అహ్మద్. ఛోడ్ దే ముజే,” అని దీనంగా చూశాడు గింజు కుంటూ. ఒక్కక్షణం ఆగిపోయి వాడి మనసులోకి చూశాను.

‘నా అబద్ధం నమ్మాడో లేదో. ఇప్పుడేమన్నా తేడా వస్తే ప్లానంతా అప్‌సెట్ అవుద్ది,’ అనుకుంటున్నాడు. ముఖంలో మాత్రం కొట్టొచ్చిన దైన్యం.

మృత్యుముఖంలోనూ ఏం నటిస్తున్నావురా! నీ ముందు ఐదుగురిదీ ఇదే తీరు.

షాహిదాతో సహా.

ఏడాది తర్వాత కూడా ఆమె మాటలు నా జ్ఞాపకాల్లో తాజాగానే ఉన్నాయి.

“పోయిన్నెల నకుల్ చాట్ పేలుడులో మీ అమ్మ పోవటమేంటి? ఆ కుట్రలో నా హస్తం ఉండటమేంటి? మన పెళ్లయ్యేనాటికే అత్తయ్య కదల్లేని స్థితిలో మంచాన పడుందని, అదే మంచంలో ఏడాది కిందట పోయిందని కైసే భూల్ గయే ఆప్? ఆమె పోయి నప్పట్నించీ అదోలా ఉంటే దిగులు పెట్టుకున్నావే మోలే, మెల్లిగా నువ్వే బయట పడతావనుకుని సరి పెట్టుకున్నా. చూడబోతే నీకేదో పిచ్చెక్కినట్టుంది. ఏదేదో ఊహించేసుకుంటున్నావు. నేను జిహాదీనేంటి నాన్సెన్స్! ఐదేళ్లు కలిసి కాపురం చేసినదాన్ని, మైగాడ్, ఆ కత్తెక్కడిది? ఏం చేస్తున్నావ్ స్టాపిట్... యా అల్లా.”

అదే తన ఆఖరి సంభాషణ. మహానటి. చచ్చే ముందూ నిజం ఒప్పుకు చావదే! పైగా నేను పిచ్చి వాడినని నన్నే నమ్మించబోయింది.

ఈ ఉగ్రవాదులందరికీ ఇదో ఉమ్మడి రోగం. తమ పిచ్చి తామే ఎరగని ఉన్మాదం. బ్లడీ సైకోపాత్స్. వీళ్ల పిచ్చికి ఒకటే మందు.

ఎత్తి పట్టుకున్న కత్తి కసిగా కిందకి దిగింది. సూటిగా, లోతుగా చిరంజీవి గుండెలోకి.

వాడి కళ్లలో కొడిగడుతున్న వెలుగుని తృప్తిగా చూస్తూండగా ఎందుకో మేధావి మాటలు గుర్తొ చ్చాయి.

‘నువ్వేది నమ్మితే నీకదే నిజం.’ ❈



*శాస్త్ర విషయాలకి చారిత్రక ఘటనలు, కొంత కల్పన జోడించి అనిల్ ఎస్. రాయల్ రాసే కథలు ఉత్కంఠ, ఊహించని మలుపులు, కొసమెరుపులతో కూడి పాఠకులను సంభ్రమానికి గురిచేస్తూ, విజ్ఞానానిన, వినోదాన్ని పంచుతాయి. శాన్‌ఫ్రాన్సిస్‌కో తీర ప్రాంతంలో నివాసం.*

# భక్తి రజని

లలిత సంగీతం అనేదానికి ఓ కొత్త శైలిని,
సరికొత్త రూపాన్ని సృష్టించినవారిలో రజనీకాంతరావు
చాలా ముఖ్యులని చెప్పాలి. లలిత సంగీతం అనేదానికి మాటలు
లలితంగా వుండాలి. కవిత్వం ఉండాలి. కేవలం తేలిగ్గా వుండే
మాటలుంటే చాలదు. కవిత్వం ఉండాలి. అందులో భావం వుండాలి.
దానికి ఎంత వరకు సంగీతం కావాలో అంతవరకు ఉండాలి. ఇది
గుర్తించినవారు రజనీకాంతరావు. ఆయన స్వయంగా గొప్ప గాయకుడు,
గొప్ప పండితుడు అవడం మూలాన ఆయనకు ఈ విధంగా
కొత్త సంగీతాన్ని సమకూర్చే భాగ్యం కలిగింది. దానివల్ల
ఓ లలిత సంగీతం అనేది ఏర్పడింది.
అది ఇప్పుడు బహుళ ప్రచారంలో వుంది .

**-బాలమురళీకృష్ణ**

ఓహో విభావరీ– ఓహో విభావరీ...!

వందేళ్ళ బాలుడు, జేజిమామయ్య, రజనికి జేజేలు.

మూడేళ్ల క్రితం బాలాంత్రపు హేమచంద్రగారు వారింట కొంతమంది విజయవాడ సాహితీమిత్రులని కలిసే ఏర్పాటుచేశారు. వారి తండ్రి శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారు సమావేశం జరుగుతున్నంతసేపు ఎవరో తెచ్చిన పుస్తకాలు తిరగేస్తూ మౌనంగా కూర్చున్నారు. చివరిలో ఎవరో ఆయన పాట ఒకటి పాడారు. ఆ పాట ఇంకా బాగా పాడవచ్చు అంటూ ఆయన స్వయంగా పాడటం మొదలుపెట్టారు.

సమావేశం ముగిశాక రజనీకాంతరావుగారికి నమస్కరించి, ఇంక బయలుదేరుతున్నాను, అని చెప్పగానే– ఉన్న పాటున ఆయన, 'ఏమంత తొందరా?' అంటూ పాట అందుకున్నారు.

రజనీగారిని కలవడం మరపురాని అనుభవం. **-జంపాల చౌదరి**

తెలుగు లలిత సంగీతంలో 'రజనీ' గంధం– ఉదయాన్నే సూర్యుని లేత కిరణాలతో పాటుగా రేడియో మోసుకు వచ్చే భక్తి సంగీత తరంగాలు మనందరికి శుభోదయాన్ని పలికేవి అని వేరే చెప్పాలా! “భక్తిరంజని”లో రజని వినిపించిన వచనాలు, (శ్యామలా) దండకాలు, గద్యాలు, (సూర్య)స్తుతులు తెలుగువారి దైనందిన జీవితంలో భాగాలయి పోయాయి. **-పరుచూరి శ్రీనివాస్**

ఈ రోజుల్లో తెలుగు భాషా, సంస్కృతులకు, లలిత కళలకు సంబంధించి మహాపురుషుడు, ప్రాతః స్మరణీయుడు వంటి మాటలు ఉపయోగించగల వ్యక్తులు దాదాపుగా లేరు. అటువంటి ఒకే ఒక్కరు బాలాంత్రపు రజనీ కాంత రావు. సరిహద్దుల్ని చెరిపేసిన పుంభావ సరస్వతి ఆయన. **-మృణాలిని**

రజనీగా ఆయన ఈ దేశంలో గాలీ, వెలుగూ, నీరూ, పృథ్వీ ఉన్నంతకాలమూ వాటిలో సంచరిస్తూనే ఉంటారు. సంగీతాభిమానుల హృదయాల్లో ఆయనెప్పటికీ చిరంజీవులే. **-ఇంద్రగంటి జానకీ బాల**

సంగీత సాహిత్యాల సంకీర్ణ కాననంలో దివిటీ పట్టుకొని వెంట వచ్చినది రజనీ రాసిన “ఆంధ్ర వాగ్గేయకార చరితము. **-వి.ఎ.కె.రంగారావు**



పుస్తక సమీక్ష

కొమ్మన రాధాకృష్ణ రావు




**తానా బహుమతి నవల**

# నీల - మూడు తరాల కథ

హఠాత్తుగా కొద్దిరోజుల క్రితం తానా పురస్కారం అందుకొన్న నవలగా 'నీల' గురించి పాఠకలోకానికి సమాచారం. ఏ పత్రికలోనూ సీరియల్ గా రాలేదు. 550 పుటల మేర విస్తరించిన నవల అని తెలిసే అవకాశమూ లేదు. (1986-2011) కాలాల మధ్య ఉత్తరాంధ్ర మొదలు భాగ్యనగరం వరకు కథాకాలంలో నెలకొన్న కొన్ని వాస్తవాలకు అక్షరరూపం. నిజం ఎక్కువగా, కథనాన్ని ఆశ్రయించిన నవల. కల్పన చాలా తక్కువ.

25 ఏళ్లలో మూడు తరాల మేర విస్తరించిన కథ ఇది.

ప్రణాళిక మొదలు స్పృశించిన ప్రతి అంశం వెనుక అపార పరిశోధన ఉంది. పరిశీలన ఉంది. అనితర సాధ్యమైన అధ్యయనం ఉంది. నిశితమైన విశ్లేషణ ఉంది. పరిమళించే మానవత్వం ఉంది. ఉండవలసినంత క్షమ ఉంది. పొరలు పొరలుగా విస్తరించే జీవితంలో రకరకాల సంకటాల, ఘర్షణల రహస్యాలున్నాయి. కవిత్వం ఉంది.

స్త్రీ పురుష సంబంధాల్లో ఎవరు ఏమి కోరుకొంటున్నారు, స్వాభిమానం ఉన్న మహిళ ఏమి కోరుకుంటుంది అన్న విషయాలకు సంబంధించి గాఢమైన చర్చ ఉంది. అన్నింటినీ మించి స్త్రీ పురుషుల మధ్య జీవితంలో లైంగిక బంధానికి - ప్రేమకు గల అంతరాన్ని చెప్పిన తీరు, 'నీల'ను ఒకటికి రెండుమార్లు చదివేలా చేస్తుంది.

నీతి-అవినీతి అనే పడికట్టు పదాల పరిధి దాటిన నిజాయితీ ముఖ్యం. ప్రేమించడం, ప్రేమించబడడం ఉన్నతమైనవే కానీ క్షమించగలగడం సర్వోన్నతం అని గ్రహిస్తాం. క్షమించగలగడం వరకూ మనిషి ఎదిగితే జీవితానికి పరిపూర్ణత ఉంటుంది. అదేదో దేవుడు చేసిన పని మనమే చేసినట్టుగా ఉంటుంది. ఇదంతా మన గ్రహణలోకి రావాలంటే 'నీల'ను అధ్యయనం చేయాలి. చలం సమకాలీన సమాజంలో కంటే తర్వాతే ఎక్కువ అర్థం కావడం జరిగింది కాని మల్లీశ్వరి 'నీల'ను సమకాలీన సమాజం పట్టించుకోవలసిన అవసరం ఉంది.

ఇప్పటి సమాజంలో ఒంటరిగా ఉంటున్న మహిళలు, వివాహంతో ప్రమేయం లేకుండా కేవలం నమ్మకంతో సహజీవనం చేస్తున్న స్త్రీ పురుషులు, వైవాహిక బంధాన్ని గౌరవించలేక, వ్యామోహాలను కట్టడి చేసుకోలేక ఎక్కడ మునిగి ఎక్కడ తేలుతున్నారో తెలియక వంచనలో, దుఃఖంతో, హింసతో నలుగుతున్న జీవితాలూ నవలలో కనిపిస్తాయి.

ఓ పది పైసలు తక్కువకు రిక్షా దొరుకుతుందంటే, ఇంట్లో పని పాటలకు విరివిగా మనుషులు దొరుకుతున్నారంటే- మనకు కలిసివచ్చే పది పైసల గురించే తప్ప దాని వెనుక దాగిన దుఃఖం, ఘర్షణ, పోరాటం మనకు తెలియవు.

ఓ రకంగా మనవి సాగుబడి జీవితాలు. బ్రతుకు తెరువును వెతుక్కుంటూ నమ్మి వచ్చినవాళ్ల జీవితం తెలియదు. రాజకీయ నాయకులకు మాత్రం కార్మికుల ఓట్లు కావాలి. యజమానుల నిధులూ కావాలి. నాయకులు కూడా సమస్యలను కోరినంతగా పరిష్కారాలను పట్టించుకోరు.

ఈ నేపథ్యంలో తాగుడుకు బానిసై కుటుంబ భారం వీసం మోయని పరిశికి కుట్టుపని చేసి గుట్టుగా కుటుంబాన్ని నెట్టుకొస్తున్న చంద్రకళకు జన్మించిన బిడ్డగా నీలను ఏలూరు చోళదిబ్బలో తొలిగా చూస్తాం. చివరిలో ప్రముఖ న్యాయవాది సదాశివతో జీవితాన్ని పంచుకున్న సహచరిగా చూస్తాం. ఏలూరు మొదలు రాజమండ్రి, విశాఖ తప్ప హైదరాబాద్ వరకు నీలతో పాటే నవలలో పాస్టరమ్మ కనబడతారు.

నీల, ప్రసాద్ సరళ - రాజమండ్రి, నీల, పరదేశి (నీల పెట్టిన పేరు), చేతన - విశాఖ, నీల, సదాశివ వసుంధర - హైదరాబాద్ ప్రధాన భూమికలుగా రచన సాగుతుంది.

ఆరంజ్యోతి స్టాలిన్ సూర్యం, ఆటోరాజు తొలి దశలోనూ సంపూర్ణ రెడ్డయ్య, శుభాంజలి, రత్నాకర్, రాధాకృష్ణ మలిదశలోనూ ఏలూరులో మనల్ని పలకరిస్తారు. స్టాలిన్ సూర్యం పాత్ర మాత్రం చివరివరకూ పరోక్షగా పలకరిస్తూనే ఉంటుంది. స్టాలిన్ సూర్యం, బహుశా నీలలో ఒక పార్శ్వంగా ఉండిపోయిందేమో!

వైజాగ్‌లో పైడమ్మ అనుభవాలు మనలను ఆర్ద్రంగా చేస్తాయి. ఉత్తరాంధ్ర జీవితంలో మనకు తెలియని మిత్తరికం సంభ్రమానికి గురి చేస్తుంది. హైదరాబాద్‌లో మీనో, అజిత, నీతూబాయి, ప్రకాష్, హవల్దార్ మత్తయ్య, సంతోషి, ప్రవీణ్ ఒక్కొక్కళ్లది ఒక్కో కథ.

నవలలోని సంభాషణలు, సంఘటనలు, సన్నివేశాల కల్పనలో బలం వల్ల మనసును ఆవరించి వేస్తాయి.

పాస్టరమ్మ పాత్ర ఎంత గొప్పగా ఉంటుందంటే, మనం కూడా చర్చికి వెళ్లి ఆ వాక్యాలు వినాలని పిస్తుంది.

"మీతో కలిసి జీవించడం ఇష్టమే. కానీ నాదొక కోరిక. మీరు నాతో ఉన్నంతకాలం నా ఒక్కదానితోనే ఉండాలి," అంటుంది నీల సదాశివతో. కొన్ని పంక్తుల తర్వాత, "నీ పీడకలలతో నేను స్నేహం చేయనన్న నమ్మకం పెంచుకో నీలూ! నువ్వు చెప్పింది నాకు అంగీకారమే," సదాశివ అంటారు. పాత్రల్లో పరిణతి చెందిన స్వభావానికి ఇవి సూటైన వ్యక్తీకరణలు.

మరో సన్నివేశం: "బిందె బోర్లించి దానిమీద కూచుని వెన్నెలలో తడుస్తూ సముద్రం కేసి చూస్తున్న ఒక ఆడమనిషి కనిపించింది. ఆమె ఒళ్లో పిల్లి బద్ధకంగా మెసులుతోంది. పక్కన కూర్చున్న కుక్క తనూ దీనంగా సముద్రాన్ని చూస్తోంది. కెరటాల హోరు తప్ప మరిక ఏ శబ్దమూ లేని నిశ్చల వ్యర్థ చిత్రంలా ఉంది."

ఈ పంక్తులు చదివిన తర్వాత ఒక వర్ణచిత్రం. పాఠకుల గది గోడమీద అలంకరింపబడుతుంది.

"ఈర్ష్య పాతాళమంత కఠినమైనది. ప్రేమ మరణమంత బల వత్తర మైనది."

అన్న అద్భుతమైన బైబిల్ వాక్యాన్ని ఒక సన్నివేశపు ముగింపులో వాడారు. ఈ వాక్యాన్ని అర్థవంతంగా వాడుకోవడంలో సన్నివేశ సాంద్రత, గాంభీర్యం కొన్ని పుటల వ్యాఖ్యానాన్ని కుదించినట్టయ్యింది.



పరదేశి, పైడమ్మ కలగాపులగంగా నీల ఆలోచనల్లోకి వచ్చిన స్థితి గరించి వర్ణిస్తూ-

'జోడు దుఃఖాల సవారీ చేయలేకపోతోంది నీల,' అంటుంది రచయిత్రి.

ఇంత గాఢమైన వాక్యాలు అడుగడుగునా కనబడతాయి.

సంకీర్ణ మానవ స్వభావాల్లో పొరలను, అంతరంగ ఘర్షణలను, నేపథ్యాలను ఆవిష్కరించింది. ఈ నవల రచయిత్రి శక్తి అంతా అక్షరాల్లోకి ప్రవహించి, మాటలై, వాక్యాలై, పాఠకుణ్ణి 360 డిగ్రీల్లో లోకాలను కలియజూసి కంటికి కనబడని, చెవికి వినబడని విషయాలను తెలుసుకు చావండని తరుముతాయి. ఇంతకుముందు పరిచయం లేని శైలిలో ఆలోచనలు దట్టించిన వాక్యాలు చదువురికి జ్ఞానం ప్రసాదిస్తాయి. ❀

# చూపు

నారాయణ గరిమెళ్ల

శ్రీశ్రీ 'మహా ప్రస్థానం', తిలక్ 'అమృతం కురిసిన రాత్రి' కవితా సంపుటిలతో పాటూ, ఎప్పటికీ చిరపరిచితాలైన గురజాడ మరియు వేమనల గేయ/పద్య కవిత్వాలనే ఎక్కువగా ఆస్వాదిస్తూ ఉండిపోయిన నాకు, ఆధునిక వచన కవిత్వం శివారెడ్డి రూపములో పరిచయమయ్యింది. శివారెడ్డి కవితలలో రెండు మూడింటిని అప్పటికి బాగా తెలుసు.

తలవని తలంపుగా శివారెడ్డిగారితో పరిచయంతో పాటు దగ్గరగా కొద్దిసేపు మాట్లాడే అవకాశం 1990 లలో మా ఊరిలో జరిగిన కవిత్వ వర్క్‌షాప్ (కార్యగోష్ఠి) రూపంలో వచ్చింది. ఆనాటి వర్తమాన కవిగా నాకు ఆ కార్యగోష్ఠి మృష్టాన్న భోజనాన్నే పెట్టింది. అనేకమంది కవులూ, వారి కవిత్వం, అందులో విషయాలను సూక్ష్మంగానూ స్థూలంగానూ గమనించే అవకాశం నన్ను ఉక్కిరిబిక్కిరి చేసిందనే చెప్పాలి. ఒకరోజు శివారెడ్డి తన నేపథ్యం చెప్పి, తన కవిత్వం కొంత మా కోసం చదివి వినిపించారు. ఆశ్చర్యంగా, ఆ కవితలు వింటున్నప్పటి భావోద్వేగానికి కళ్లు వర్షిస్తున్నాయన్న సంగతి కూడా మాకు తెలియలేదు. కవిత్వంలో అంతటి తన్మయత్వాన్ని, మైమరపును, ఉద్వేగాన్ని పొందడం అదే నాకు మొదటిసారి.

తన ప్రతి కవితనూ చదవడానికి ముందు, ఆయా కవితలను వ్రాయవలసి వచ్చిన అవసరం, వాటి నేపథ్యం వంటి వివరాలను ఆయన చెబుతూ ఉండడం కూడా ఇంతటి అంతరంగ గమనానికి కారణమై ఉండవచ్చును. అతని అన్ని కవితలలోకి నన్ను పట్టుకుని వదలని కవిత 'చూపు'.

అప్పుడప్పుడే గ్రీన్-సాండ్-మౌల్డ్ గురించి మెటలర్జీలో చదువుకుంటున్న నాకు, గ్రీన్ అంటే మరొక అర్థం తడి అనీ లేదా తడి ఆరని పచ్చితనమని అవగతమయ్యింది. అంతకుముందు వరకూ ఆకులను చూసినప్పుడల్లా పత్రహరితము, కిరణజన్య సంయోగక్రియలు మాత్రమే కనిపించిన నాకు, గ్రీన్-సాండ్ గురించి విన్నాక ఆకులని చూసినప్పుడల్లా నీరు కూడా స్ఫురణలోకి రావడం మొదలయ్యింది. కానీ, శివారెడ్డిగ 'చూపు' కవిత విన్నాక, ఆకులో నీటితో పాటూ, నీరుని మొక్కల (లేదా చెట్ల) వేరులలో చేర్చడానికి ఇతోధికంగా వర్ష కేంద్రమై ఉపయోగ పడుతున్న ఆకాశం స్ఫురణలోకి వచ్చింది. దానికి తోడు ప్రకృతిపై అప్పటికే ఉన్న సాన్నిహిత్యం, వల్లమాలిన ఇష్టంలు రెండూ కలగలిసి, చూపు కవిత వైపు నన్ను బలంగా ఆకర్షితుడిని చేశాయి.

ఆకుల్లో ఆకాశాన్ని, ఆకాశంలో అడవులనీ చూడడం అనేది ఒక కృతజ్ఞతా భావమని అనిపించింది. గాలి, నీరు, తిండిలలో ఏ ఒక్కటి లేక పోయినా విలవిలలాడే మనిషి; అరణ్య స్ఫృహనీ, వర్షం అవసరాన్ని, పంటల ఆవశ్యకతనూ పట్టించుకోకుండా ఉంటాడా? ఉండగలడా? పట్టించుకోకుంటే కృతజ్ఞతా భావం లేనివాడనే కదా అర్థం! కవిత ప్రారంభ వాక్యాలతోనే నాటిన తార్కిక భావనలు ఆశ్చర్యంగా అనిపించాయి. ఔను, ఆకులను చూసినప్పుడు, వాటిలో జీవ కారణమైన నీటి-నిధి లాంటి ఆకాశం కనిపించాలి. అలాగే, తల పైకెత్తి ఆకాశాన్ని చూసినప్పుడు ఆ నీటిని సద్వినియోగం చేసుకునే అడవి కనిపించాలి. సహజమైన ఈ పరస్పర ఆధార పడటాలు కనిపించనప్పుడు, మనుషులని వస్తువులుగానో అంతకన్నా హీనంగానో చూస్తున్నామనే అర్థం.

# చూపు

## కె. శివారెడ్డి

కవితా కాలం: 15 నవంబర్ 1977

మూలం: జైత్రయాత్ర కవితా సంపుటి

ఆకుల్లో ఆకాశాన్ని
ఆకాశంలో అడవుల్నీ చూడలేనివాడు
మనుషుల్లోని మహత్తర ఆకాశ అటవీ
సౌందర్యాల్ని చూడలేడు
రోడ్లలో నదుల్నీ
నదుల్లో నవచైత్రపథాల్నీ చూడలేనివాడు
మనుషుల్లోని తిరుగుబాటు పొద్దుటిపూటల్ని
చూడలేడు
మొనదేలిన గరికపోచలో పిడిబాకునీ
నల్లమేఘం రవిక వెనక 'రవిస్తనాన్నీ' చూడలేనివాడు
మనుషుల్లోని తిరుగుబాటు పొద్దుటిపూటల్ని
చూడలేడు
వాడికి
కుక్కపిల్ల కుక్కపిల్లే
నాకు అనంత ఆర్తనాదం
వాడికి
బానిస బానిసే
నాకు బానిస ఎక్కుపెట్టిన విల్లంబు
వాడికి
మట్టి మట్టే
నాకు మట్టి కవిత్వం

అలాగే, రోడ్లని చూసినప్పుడు ప్రవాహం అవలోకం కావడానికి ఫ్లూయిడ్ డైనమిక్స్ సబ్జెక్టే తెలిసి ఉండనక్కరలేదు. నిత్యం తదేకంగా రోడ్లని పరిశీలిస్తే ఒక పొరకు సాపేక్షంగా మరొక పొర కదులుతున్నట్టున్న వాహనాలూ మనుషులూ మనకి ప్రవాహాన్ని స్ఫురింపచేస్తాయి. జీవితానుభవం ఘన పదార్థాలలో కూడా ప్రవాహాలను నిస్సందేహంగా దర్శించగలదు. మరి నదులలో నవచైత్ర పథాల్ని చూసిన అనుభవానికి, ఐదేళ్లపాటూ నది పక్కనే ఉన్న మా ఇల్లు ఉపకరించినది. ఇప్పుడు అర్థమయ్యింది, నేను ఎప్పటి నుండో మనుషులలోని నవనవోన్మేష ఆకాశ వసంతోత్సవాలని చూస్తున్నానని.

నల్ల మేఘం రవిక వెనుక రవి స్తనంని చూడడానికి సహనం పరిశీలనాలతో పాటూ, నిత్యం మండే సూర్యుడ్ని చూసే తెగువ కావాలి. అవి లేనపుడు మనుషుల్లోని తిరుగుబాటు పొద్దుటిపూటలని చూడగలిగే అర్హతలు కూడా ఉండవు.

ఈ పద చిత్రాలు, పోలికలూ అన్నీ ఒక ఎత్తైతే తరువాత వాక్యాలు అందులో భాగమైన పదచిత్రాలు పోలికలూ వాటిని చూసిన చూపు వేరే తీరు.

కుక్కపిల్లలో ఆనంత ఆర్తనాదాన్ని చూడడానికి, వంగి పోయాడనుకున్న బానిసలో ఎక్కుపెట్టిన విల్లంబు చూడడానికి, మట్టిలో కవిత్వాన్ని చూడడానికి ప్రత్యేక దృక్కోణం మాత్రమే కాదు, ఆ చూపు కావాలి. అందరూ చూడగలిగేది చూస్తూ, ఎవరికీ గోచరించని దానిని తనదైన కోణంలో చూడగలిగినప్పుడే కవి లేదా తత్వవేత్త లేదా శాస్త్రవేత్త వంటి వాడు కాగలుగుతాడని చెప్పగలము.

ఎంతో నిరంకుశంగా వ్రాసినట్టనిపించినా, కవిత నిండా పరుచుకున్నవి ప్రేమని వ్యక్తం చేసే భావాలే.

ఈ కవితని ఇప్పటి వరకూ ఎన్ని సందర్భాలలో ప్రస్తావించానో, ఉదహరించానో, 'కవిత్వం అర్థం కాదు' అన్న వారందరికీ వివరంగా విశదపరిచి చెప్పానో లెక్కే లేదు. అంత ఇష్టం ఈ కవిత అంటే.



***నారాయణ గరిమెల్ల రచయిత, పరిశోధకుడు, కవి. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో చదివి, అమెరికాలో భార్య, ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నారు.***

కొసరి పాటలు

# కొసరాజు రోజులు మారాయి

❖ చంద్రహాస్

**కొసరాజు పేరు వినగానే 'ఏరువాక సాగారో', 'కళ్లుతెరచి కనరా', 'జయమ్ము నిశ్చయమ్మురా' వంటి ప్రబోధాత్మక గేయాలు, 'చెంగు చెంగునా గంతులువేయండీ', 'సై సై జోడెడ్లాబండీ', 'ఒలియోఒలీ' వంటి రైతు జీవిత దర్పణాలు, 'ఏ నిమిషానికీ ఏమి జరుగునో', 'ఏటిలోని కెరటాలు' వంటి తాత్విక గీతాలు, 'జేబులో బొమ్మ', 'నీ సోకు చూడకుండా నవనీతమ్మా', 'సరదాసరదా సిగిరెట్టూ', 'అయ్యయ్యో చేతిలో డబ్బులు పోయెనే', 'చూసి చూసీ కళ్లు కాయలే కాచాయి' వంటి అజరామర హాస్యగీతాలు, ఇంకా వందలాది పల్లెటూరిపాటలు, జానపద గీతాలు సినీ సంగీత ప్రియులకు జ్ఞాపకానికి వస్తాయి. కొసరాజును తొలుత సినీరంగానికి తన 'రైతుబిడ్డ ' సినిమా ద్వారా పరిచయం చేసినవారు గూడవల్లి రామబ్రహ్మంగారు. కానీ ఈ తొలి ప్రవేశం కేవలం పరిచయంగానే మిగిలిపోయింది. సినీ రచనా ప్రస్థానానికి పునాది కాలేకపోయింది. మలి ప్రవేశం, తరువాత చాలా కాలానికి గానీ జరగలేదు. ఆ అవకాశాన్ని కల్పించిన సినిమా 'పెద్దమనుషులు.' పెద్దమనుషులు పెద్ద మనుషులు తర్వాత కొసరాజు వ్రాసిన సినిమా 'రాజూ పేద'. ఆ పాటల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.**



ఇదివరకు మనం చూసిన రాజూ-పేద సినిమాలోని ప్రసిద్ధ గీతం పల్లవి మనందరికీ తెలిసిందే.

కళ్ళు తెరచి కనరా సత్యం ఒళ్ళు మరచి వినరా
సర్వం నీకే బోధ పడురా...

అయితే ఈ పాటకు మనకు తెలియని వేరే పల్లవి కూడా కొసరాజు వ్రాసారు.

కల్ల కపటం కానని వాడా
లోకం పోకడ తెలియని వాడ
కళ్లు తెరచి చూడరోరన్నో చిన్నన్న
సత్యమేదో తెలియునురోరన్నో చిన్నన్న

సంగీత దర్శకుడు రాజేశ్వరరావు ఈ రెండు పల్లవులనూ చూసి చిన్నగా క్లుప్తంగా వున్న మొదటి దానినే తీసుకున్నారు.

2

చల్లపల్లి రాజాగారి సారధీ ఫిలింస్ పతాకంపై రోజులు మారాయి నిర్మాణం జరిగే రోజులవి. చల్లపల్లి రాజాగారి మాటమీదనే బియ్యే సుబ్బావుగారు రాజూ-పేదా పాటలకు కొసరాజును అడిగారని ఇంతకు ముందు చెప్పుకున్నాం. రోజులు మారాయి సినిమాకు కూడా పాటలు వ్రాయమని చల్లపల్లి రాజాగారి తమ్ముడు రామకృష్ణప్రసాద్, దర్శకుడు తాపీ చాణక్య కొసరాజును కలిసి అడిగారు.

రోజులు మారాయికి పదిహేనేళ్ల పూర్వం తొలి సారి కొసరాజు సినిమాకు పనిచేసిన రైతుబిడ్డ (1939) నిర్మించింది కూడా సారధీవారే.

జమీందారీ రైతుల ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పాల్గొని, వారి కష్టాలను 'కడగండ్లు' పుస్తకంగా రచించి, కవిరత్న అనిపించుకున్న కొసరాజు, రైతుల జీవితాన్ని ప్రతిబింబించే సినిమాలకు వ్రాయటం, ఆ పాటలు బాగా రావడం ఆశ్చర్యం కాదు.

అయితే ఈ సినిమాలు రెండూ చల్లపల్లి జమీందారు ఆధినంలో ఉన్న సారధీ సంస్థ నుండి రావడం విశేషం.

3

సాగరయ్య అనే భూస్వామి చేసే అన్యాయాలు, వాటి క్రింద నలిగిపోయే సన్నకారు రైతులు, వారిలో

కల్లాకపటం కానని వాడా
లోకం పోకడ తెలియని వాడా
ఏరువాక సాగారో రన్నో... చిన్నన్నా
నీ కష్టమంత తీరునురోరన్నో చిన్నన్నా

నవధాన్యాలను గంపకెత్తుకొని...
చద్ది యన్నము మూట గట్టుకొని
ముల్లుగ్రరను చేతబట్టుకొని...
ఇల్లాలును నీ వెంటబెట్టుకొని ॥ఏరు॥

పడమట దిక్కున వరద గుడేసె...
ఉరుముల మెరుపుల వానలు గురిసె
వాగులు వంకలు ఉరవడి జేసె...
ఎండిన బీళ్లూ ఇగుళ్లు వేసె ॥ఏరు॥

కోటేరును సరిజూచి పన్నుకో
యలపటదాపట ఎడ్ల తోలుకో
చాలు తప్పక కొంౘ వేసుకో
విత్తనమ్ము విసిరిసిరి జల్లుకో ॥ఏరు॥

పొలాలమ్ముకొని పోయేవారు...
టౌనులో మేడలు కట్టేవారు
బ్యాంకులో డబ్బును దాచేవారు...
నీ శక్తిని గమనించరు వారు ॥ఏరు॥



పల్లెటూళ్లలో చెల్లని వాళ్లు...
పాలిటిక్సుతో బతికే వాళ్లు
ప్రజాసేవయని అరచేవాళ్లు...
వాళ్లు వంచి చాకిరికి మళ్లరు ॥ఏరు॥

పదవులు స్థిరమని భ్రమసే వాళ్లే...
వోట్లు గుంజి నిను మరచే వాళ్లే
నీవే దిక్కని వత్తురు పదవోయ్...
రోజులు మారాయ్ రోజులు మారాయ్
మారాయ్.. మారాయ్.. మారాయ్..
రోజులు మారాయ్ ॥ఏరు॥

చైతన్యం వచ్చి సంఘటితమై ప్రభుత్వం సహాయంతో ఎదురుతిరగటం మొదలైన సీరియస్ విషయాలతో నిండిన సినిమా రోజులు మారాయి. అయినా కొండేపూడి లక్ష్మీనారాయణగారి ఆశాభరితమైన సజీవమైన కథ, పదునైన సహజ సంభాషణలు, తాపీ చాణక్య దర్శకత్వం, సినిమాను హుషారుగా నడిపిస్తాయి. సినిమాలో మరీ నిదానంగా ఉన్న ఒకచోట ఒక నృత్య గీతాన్ని పెడితే బాగుంటుందని కొంచెం ఆలస్యంగానైనా సరిగా గుర్తించారు దర్శక నిర్మాతలు.

దాదాపుగా ఇటువంటి సన్నివేశానికే రాజూ-పేదా కోసం వ్రాయబడి, వదిలేసిన పల్లవి కొసరాజుకు గుర్తుకొచ్చి ఉంటుంది. రైతులు ఏరువాక సాగే సందర్భం నేపథ్యంగా, ఆయన కలం నుండి పల్లవి జాలువారింది.

కల్లాకపటం కానని వాడా
లోకం పోకడం తెలియని వాడా
ఏరువాక సాగారోరన్నో చిన్నన్న
నీ కష్టమంత తీరునురోరన్నో చిన్నన్నా

మొదటి రెండుపాదాలు బాగానే ఉన్నా 'ఏరువాక'తో మొదలయ్యే మూడో పాదంలోని ఆకర్షణని గుర్తించి అసలు పల్లవిగా చివరి రెండు పాదాలు వాడుకోవడంలో సంగీత దర్శకుడు మాస్టర్ వేణు జీనియస్. ఆయనకు అనేక వాద్యాలలో నైపుణ్యం ఉండేది. ఈ పాట ప్రారంభంలో పల్లెల్లో ఉపయోగించే డప్పులను వాడి వాటిని సినిమాకు పనికొచ్చే శక్తిగల వాద్యాలుగా నిరూపించడం మరో అద్భుతమైన విషయం. ఈ డప్పుల గోల ఎందుకండీ అని పాటను తీసెయ్యమన్న మహానుభావులూ ఉన్నార్ట.

## 4

ఈపాట సాహిత్యం గురించి కొన్ని విషయాలు చూద్దాం.

ఏరువాక అనే మాటలో వాకకు వైపు అనే అర్థం ఉంది. దీనికి ఏరువంక అనే రూపాంతరం కూడా ఉంది. ఏరువాక సాగటం అంటే ఏటి క్రింద వ్యవసాయం చేసే రైతులు వ్యవసాయప్పనులు మొదలుబెట్టటం కోసం ఏటివైపు వెళ్లటం అనే అర్థంలో మొదట వాడబడి ఉంటుంది. అదే కాలక్రమేణా సంవత్సరానికి ఒకే పంట పండే రోజుల్లో ఏటేటా రైతులు చేసే మొదటి దుక్కికి, ఆ దుక్కి సందర్భంగా రైతులు చేసే పండుగకు కూడా సూచనగా స్థిరపడిందని అనుకోవచ్చు. ఈ పండుగను జ్యేష్ఠ పౌర్ణిమనాడు జరపడం ఈనాటికి కూడా ఆచారం. దీనినే ఏరువాక పౌర్ణిమ అంటారు.




వరదగుడి అంటే ఇంద్ర ధనస్సు అనే అర్థంలో వాడారని చాలాచోట్ల వ్రాయగా చూశాను. కాని తొలకరి వర్షాగమనానికి సూచనగా సూర్యుని చుట్టూ ఏర్పడే చక్రం (పరివేషం, హేలో) అనే ఉద్దేశంలోనే కొసరాజు వ్రాసారు.

అలాగే కోటేరు వేయడం అంటే పొలం వెళ్తూనో పొలం నుండి వస్తూనో నాగలి మొదలును తిప్పి బండి కాడికి కట్టటం. కొండ్రవేయడం అంటే నాగలితో దున్నే ఒక పద్ధతి.

వీటితో పాటు ముల్లుగర్ర, ఎలపటదాపట ఎడ్లు, చద్దన్నం, బీళ్ళు, ఇగుళ్ళు ఇవన్నీ కావ్య వస్తువులుగా సినిమా సాహిత్యంలోకి ప్రవేశించాయి ఈ పాటతో. పల్లెసీమ పలుకులకు శిష్ట సాహిత్యం సరసన పెద్దపీట వేసి ప్రత్యేకస్థానం కల్పించి 'కాదేదీ కవిత కనర్హం' అన్న మాటను తనదైన శైలిలో నిజం చేసిన వైతాళికుడు కొసరాజు.

తరచి చూస్తే ఆరు చరణాల ఈ పాట మొదటి సగం (వ్యవసాయం) రెండో సగం (పల్లెలను వదిలి పట్నం పోయినవారిపట్ల వ్యంగం) వస్తుపరంగా వేర్వేరు పాటలుగా కనిపిస్తాయి. మొత్తం వ్యవసాయం అయితే మొహం మొత్తుతుందనుకున్నారేమో, దర్శక నిర్మాతలు చివరి మూడు చరణాలను మార్చి మళ్ళీ వ్రాయించారని తెలిస్తే బాధ కలుగుతుంది.

## 5

ఏరువాక పాట గురించి చెప్తూ ఒక సంతోషకరమైన సమయంలో వచ్చింది గాబట్టి అంత హిట్ అయిందని అభిప్రాయపడ్డారు అక్కినేని.

అదొక్కటేకాక కొసరాజు మాట, మాస్టర్ వేణు వరసా, సినిమాని ఒక్క తన పాటతో నిలబెట్టగల జిక్కీ కంఠం, తెరకు కొత్త వెలుగు తెచ్చిన నూతననటి, భావి హిందీసీమ సితార వహీదా రెహ్మాన్ దరహాసం, అభినయం, ఇవన్నీ ఈ పాటకు పట్టం కట్టి తెలుగునేల నలుచెరగులా ఊరేగించాయి.

ఏరువాక పదమ్మదే వేనవేలు
దిగ్దిగంతాల కీర్తికి ఆనవాలు

అని కొసరాజు ఒక సందర్భంగా వ్రాసుకున్నారు. దిగ్దిగంతాల కీర్తి అన్నది అతిశయోక్తికాదు. ప్రఖ్యాత హిందీసీమ సంగీత దర్శకులు ఎస్.డి. బర్మన్ (బంబాయి కా బాబూ), చిత్రగుప్త (పతంగ్) వారి సినిమాల్లో ఈ పాట వరసను వాడుకున్నారు. ఇందులో 'బంబాయి కా బాబూ' లోని 'దేఖ్ నే మే భోలా' పాటలో 'బంబయ్ సే ఆయా హై బాబూ చిన్నన్న' అని చివరి తెలుగు మాటను కూడా యథా తథంగా తీసుకున్నారు. ఆ పాట వరస, పల్లవిలోని శబ్దసౌందర్యం వారికి అంత నచ్చిందన్న మాట.

రోజులు మారాయి తర్వాత కొద్దికాలానికి వచ్చిన మదురైవీరన్ అన్న తమిళ సినిమాలో 'ఏరువాక' పాట వరసను వాడుకున్నారు. ఇంకా కొంత కాలానికి రోజులు మారాయి తమిళ వెర్షన్ కూడా రావడంతో తికమక పడ్డ తమిళులు మదురై వీరన్ పాట అందులో కాపీ కొట్టారని భ్రమపడటం ఒక కొసమెరుపు.

(సశేషం)

## *Happy Mother's Day*





### *There is no substitute for a*
## MOTHER'S HUG



# మనవాళ్లు

**రోజూ చూస్తున్నా ప్రకృతి ఎప్పుడూ కొత్తగానే ఉంటుంది. ప్రతీది వింతగానే ఉంటుంది. ప్రతి పులుగూ, ప్రతి పిట్టా చూసే కన్నుండాలే గాని అందంగానే కనబడతాయి. అలాంటి అందాలన్నీ ఒడిసి పట్టుకొని మన కళ్ల ముందు నిలబెట్టిన అత్యంత ప్రతిభావంతమైన శ్యామ్ బొల్లినేని కెమెరా కన్ను చూపిన అందాలు ఇవి...**



ఆకులో ఆకునై, కొమ్మలో కొమ్మనై అంటూ ప్రకృతిలో వ్యాహ్యాళి చేయడం ఎవరికైనా సంతోషమే.


ప్రకృతి ఇష్టం లేని వాళ్ళెవరుంటారు?

ఆ వ్యాహ్యాళి ఆరోగ్యమూ, ఆనందమూ కూడా.

కొంతమంది ఆ అనందాన్ని కంటి కటకంలో బంధించి మరీ ఇంటికి తెచ్చుకుంటారు. అలాంటి వారిలో శామ్ బొల్లినేని అభిరుచి వేరు.

కంటికి కనబడిన ప్రతీ పక్షినీ తన కెమేరాలో బంధించి మరీ దాచుకుంటారు. ఆ అభిరుచి ఆర్ట్‌గా మారితే – ఇవిగో ఈ రంగు రంగుల పక్షులే మనల్ని పలకరిస్తాయి.

తెనాలి వాసులైన శామ్ ఫార్మింగ్‌టన్ హిల్స్, మిషిగన్‌లో ప్రస్తుత నివాసం.




దట్టమైన అడవుల్లో వ్యాహ్యాళితో మొదలైన వ్యాపకం పక్షుల్ని పరికించడం వరకు వెళ్లింది. చూసిన పక్షుల్ని ఫొటోలు తీయడం అన్న హాబీ కాస్తా వాటిని అధ్యయనం చెయ్యడం వరకూ సాగింది. ఇప్పటివరకూ రెండు వేల పైచిలుకు పక్షుల ఫొటోలు తీశారు.

'కదలని వాటిని ఫొటోలు తీయడం సులభం. కదిలే వాటిని తీయడం కష్టం. అందునా క్షణం కుదురులేని పక్షుల్ని ఫోటోలు తీయడం ఆషామాషీ వ్యవహారం కాదు. ఎంతో ఓపికా, సహనమూ, శ్రద్ధా కావాలి. ఈ పక్షుల ఫొటో హాబీ ఇవన్నీ నాకు నేర్పింది,' అంటున్నారు శ్యామ్.


రోజుకొక కొత్త పాఠం ఈ ప్రకృతి నేర్పుతుంది.

ఇవి కాకుండా తీరిక సమయాల్లో బాస్కెట్ బాల్ ఆడతారు.

డిట్రాయిట్ 2015 తానా సమావేశాల్లో క్రియాశీలక బాధ్యతలూ నిర్వహించారు.


© Sam Bollineni


© Sam Bollineni




© Sam Bollineni




ఆంధ్రుల ఆరాధ్య నటుడు
ఎన్.టి. రామారావు జయంతి
May 28